ఉష్ణోగ్రత (అంచనా)

21-4-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	41	27
తెనాలి	39	26
నరసరావుపేట	40	25
బాపట్ల	37	27
రెంటచింతల	41	26

తమ్ముళ్లలో.. వజ్రోత్సాహం


వినుకొండలో అన్నదానం చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు


సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి


పిడుగురాళ్ల కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు


చిలకలూరిపేటలో చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు


పెదకూరపాడులో చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

- అధినేతకు అభిమానుల నీరాజనాలు
- వాడవాడలా చంద్రబాబు జన్మదినోత్సవాలు
- రక్త.. అన్నదానాలు.. రోగులకు పండ్లు పంపిణీ
- కేకులు కట్ చేసి సందడి చేసిన టీడీపీ శ్రేణులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
టీడీపీ అధినేత.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి 75వ జన్మ దినోత్సవాన్ని జిల్లా అంతటా తెలుగు తమ్ముళ్లు.. అభిమానులు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. వజ్రోత్సవ జన్మదినోత్సవాలను వాడవాడలా తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా జరిపారు. పల్లెలు.. పట్టణాల్లో అట్టహాసంగా వేడుకలు జరిగాయి. రక్తదాన శిబిరాల్లో యువకులు రక్తదానం చేసి అధినేతపై అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ పార్టీ నేతలు, శ్రేణులు చర్చిలు, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్న తమ అధినేత నిండు నూరేళ్లు వర్ధిల్లాలని శ్రేణులు కోరుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లాలో పలు చోట్ల అన్నదానాలు జరిగాయి. టీడీపీ కార్యాలయాలతో పాటు పట్టణాలు, గ్రామాల్లోని కూడళ్లలో చంద్రబాబు జన్మదినోత్సవ కేకులను ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కట్ చేశారు. స్వర్ణాంధ్ర లక్ష్యంగా చంద్రబాబు పాలన చేస్తున్నారని నేతలు తెలిపారు.

వినుకొండ నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదినోత్సవం అట్టహాసంగా జరిగాయి. చంద్ర బాబుకు ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటూ వినుకొండ శ్రీనివాస నగర్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో జీవీ ప్రత్యేక పూజలు జరిపారు. నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాయంలో జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. నరసరావుపేట నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ కార్యాలయంలో లావు శ్రీకృష్ణదేవరాయలు కేక్‌లను కట్ చేశారు. జిల్లా కార్యాలయం వద్ద మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించారు. చిలకలూరిపేటలోని టీడీపీ కార్యాలయం నుంచి ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్లపై చంద్రబాబు ఫొటోలతో తీన్మార్, తప్పెట్లు, డీజేలతో రైతులు, పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. పుల్లా రావు స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు.

చిలకలూరిపేటలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరా యలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ల నేతృత్వంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. మాచర్లలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పండ్లు పంపిణీ చేశారు.


నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే అరవిందబాబు, డాక్టర్ కడియాల, సుబ్బరాయగుప్త



పేదలకూ.. కార్పొరేట్ విద్య

- ఆర్టీఈ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థులకు ఉచితం
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు కేటాయింపు
- వచ్చే నెల 15 నుంచి 20 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం
- న్యాయ సమస్యలు తలెత్తకుండా పక్కాగా అమలుకు ప్రణాళిక
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 5000 మందికిపైగా అవకాశం

గుంటూరు(విద్య), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలోలా కాకుండా పక్కాగా పేదలకు కార్పొరేట్ విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం విద్యా హక్కు చట్టానికి(ఆర్టీఈ) సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది. విద్యాహక్కు చట్టం ద్వారా పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లు కేటాయించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళిక సిద్ధం చేసింది. దీంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో పరిధిలో ఈ విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో 5 వేలకు పైగా పేద విద్యార్థులు అడ్మిషన్లు పొందనున్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతో విద్యా హక్కు చట్టం ద్వారా సీట్లు వచ్చినా ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం కల్పించలేని దుస్థితి నెలకొంది. గడిచిన ఐదేళ్లలో ఈ చట్టాన్ని అస్తవ్యస్తంగా అమలు చేయడంతో పేదలు ఆ అవకాశాన్ని పొందలేక పోయారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రైవేట్ యాజమాన్యాలు కోర్టులను ఆశ్రయించి విద్యా హక్కు చట్టం అడ్మిషన్లకు నిరాకరించాయి. ప్రైవేట్ యాజమాన్యాలకు దీటుగా గత ప్రభుత్వం న్యాయపరమైన అంశాల్లో నిర్లక్ష్యం వహించింది. దీంతో విద్య హక్కు చట్టం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు ఫీజులు చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొంత మంది విద్యార్థులు సీట్లు వచ్చినా యాజమాన్యాల వేధింపులు కారణంగా చేరకుండా ఇతర పాఠశాలకు వెళ్లి పోయారు. ఈ నేపథ్యంలో ఈ సారి న్యాయపరమైన సమస్యలు తలెత్త కుండా విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సమగ్ర శిక్ష ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 400కు పైగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండగా 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ద్వారా కేటాయించాల్సి ఉంది. ఈ చట్టం ప్రకారం అడ్మిషన్లు పొందే విద్యార్థుల ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుంది.

అర్హులు.. దరఖాస్తు ఇలా..

విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం పొందడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, ఓసీలో విభిన్న ప్రతిభావంతులు, అనాథలు, హెచ్ఐవీ బాధిత తల్లిదండ్రుల పిల్లలు ఆర్టీఈ ప్రవేశాలకు అర్హులు. ఆయా వర్గాల విద్యార్థులు తమ సమీపంలోని ఐబీ, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, స్టేట్ సిలబస్‌లో బోధన అందించే ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థుల ఆధార్, ఇతర ప్రాథమిక వివరాలతో https://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో మే 15 నుంచి 20వ తేదీలోగా రిజిస్టర్ చేసుకోవాలి. అదేవిధంగా సచివాలయాలు, మండల విద్యా వనరుల కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అర్హులకు లాటరీ ద్వారా సీట్లు కేటాయిస్తారు. ఇతర సమాచారం కోసం 1800 42 58 599 అనే టోల్ ఫ్రీ ద్వారా తెలుసుకోవచ్చని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక తెలిపారు. మే 21 నుంచి 24వ తేదీ లోగా మొదటి విడత అర్హుల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.



ఎప్పుడిస్తారో...

- రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరులో జాప్యం
- తహసీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- సంక్రాంతి.. ఉగాది అన్నారు.. దసరాకైనా ఇచ్చేనా
- ప్రజాప్రతినిధులను నిలదీస్తున్న దరఖాస్తు దారులు

అధికారంలోకి రాగానే కొత్తగా రేషన్ కార్డులు ఇస్తాము. అర్హులైన లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందజేస్తాము.. అన్నారు. అయితే మరో నెలన్నరకు కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. అయినా ఇంత వరకు కొత్త రేషన్ కార్డులు, సామాజిక పింఛన్ల ఊసే లేదు. ప్రభుత్వం నుంచి వీటి పై కనీస ప్రకటనలు కూడా ఉండటంలేదు. దీంతో కార్డులు, పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వారు నిరాశకు గురవుతున్నారు. ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో కూడా అత్యధికంగా కార్డులు, పింఛన్ల కోసమే పలువురు దరఖాస్తులు అంద జేస్తున్నారు. ఒకే కుటుం బంలో తల్లి, తండ్రి, కుమారుడు, కోడలు ఉంటే రేషన్ కార్డులు వేరుగా తీసుకు నేందుకు దంపతులు ఆసక్తి చూపు తున్నారు. సంక్రాంతి అన్నారు. ఆ తర్వాత ఉగాది అన్నారు. ఆయా పండుగులు వచ్చాయి.. పోయాయి అయినా కార్డులు, పింఛన్ల జాడలేదు. ఈ పరిస్థితుల్లో దసరాకైనా ఇస్తారా అని ఆశావాహులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో, ప్రజాప్రతినిధుల పర్యటనల్లో దరఖాస్తు దారులు నిలదీస్తుండటంతో ఏమి చేప్పాలో తెలియక ఆయా నేతలు నీళ్లు నములుతున్నారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
కొత్త కార్డులు.. పింఛన్ల మంజూరులో జాప్యం జరుగుతోంది. పింఛన్లు, కార్డుల ఊసే ప్రభుత్వం ఎత్తకపోతుండటంతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కూటమి ప్రజాప్రతినిధులను, గ్రామ.. వార్డు స్థాయిలో నేతలను నిలదీస్తున్నారు. దీంతో కూటమి నేతలు ప్రజల వద్దకు వెళ్లాలంటే జంకే పరిస్థితులు నెలకొంటున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలైనా కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయకపోవడంతో అర్హులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామంటూ గతంలో ఎమ్మెల్యేల ప్రకటనలతో తహసీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కార్డులు, పింఛన్ల కోసం వేలాది మంది అధికారులకు దరఖాస్తులు అందజేశారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను ఎమ్మెల్యేలు అధికారులకు సిఫార్సు చేస్తున్నారు. అయితే రేషన్ కార్డు, పింఛన్ల మంజూరుపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

వైసీపీ హయాంలో రాజకీయ కక్షతో తొలగింపులు

వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ సానుభూతి పరులుగా ముద్ర వేసి పింఛన్లు, రేషన్ కార్డులను పెద్దసంఖ్యలో తొలగించారు. వైసీపీ నేతల సిఫార్సులతో అనర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేశారు. దొంగ మెడికల్ ధ్రువపత్రాలు సృష్టించి దివ్యాంగుల కోటాలో వందలాది మంది అనర్హులు పింఛన్లు తీసుకుంటున్నారు. ఆయా పింఛన్లపై కూటమి ప్రభుత్వం చేపట్టిన విచారణ నత్తనడకన సాగుతోంది. అనర్హులను తొలగించి అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతున్నా వారి మొర ఆలకించే వారే కరువయ్యారు.

ఇంకా జగన్ ఫొటోలతోనే కార్డులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది సమీపిస్తున్నా ఇంకా మాజీ సీఎం జగన్, వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రాలతోనే రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జగన్ ఫొటోలు ఉన్న కార్డులను మారుస్తామని, వాటి స్థానంలో కొత్త కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందే తప్ప అమలును విస్మరించిందన్న విమర్శలున్నాయి.

మూడు జిల్లాల్లో 30,796 కార్డులు రద్దు

కొత్తగా పంపిణీ ఎలా ఉన్నా.. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులను భారీగానే రద్దు చేసినట్లు పౌరసరఫరాల శాఖ లెక్కలు తెలియజేస్తున్నాయి. జూలై 2024న ఉన్న రేషన్ కార్డుల సంఖ్యకు ఈ నెలలో రేషన్ కార్డుల సంఖ్యకు వేలల్లో ఉన్న వ్యత్యాసం కనిపిస్తోంది. జూలైలో పల్నాడు జిల్లాలో 6,45,110 కార్డులు ఉండగా ప్రస్తుతం 6,34,893 కార్డులు ఉన్నాయి. గుంటూరు జిల్లాలో 5,99,511 కార్డులకు 5,88,874 ఉన్నాయి. ఇక బాపట్ల జిల్లాలో 4,86,029 కార్డులకు 4,76,087 మాత్రమే ఉన్నట్లు సంబంధిత పోర్టల్ ద్వారా అర్థమవుతోంది. అంటే పల్నాడు జిల్లాలో 10,217, గుంటూరు జిల్లాలో 10,637, బాపట్ల జిల్లాలో 9,942 కార్డులు తగ్గినట్లు సదరు శాఖ లెక్కలు చెబుతున్నాయి. మూడు జిల్లాల్లో 30,796 కార్డులు తగ్గాయి.



రేషన్ కార్డుతోనే పథకాల లబ్ధి

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలంటే ప్రధానంగా రేషన్ కార్డు ఉండాలి. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉప కార వేతనాలకు రేషన్ కార్డు ఆదాయ ధ్రువీకరణపత్రంగా ఉపకరిస్తుంది. ఎన్టీఆర్ వైద్య సేవల కార్డు ఉండాలన్నా ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నా రేషన్ కార్డు తప్పని సరి. పింఛన్ మంజూరుకు కూడా రేషన్ కార్డు ఉండాల్సిందే. దీంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వేలాది మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డు లేని వారు, సాంకేతిక కారణాలతో కార్డు పొందలేని వారు తమకు తాజాగా మంజూరు చేయాలని అధికారులను కోరుతున్నారు.

భూసేకరణలో.. మాయాజాలం

- మాచర్ల బైపాస్‌తో బడాబాబులకు లబ్ధి
- గెజిట్ నోటిఫికేషన్‌కు ముందే భూముల కొనుగోలు
- మాజీ మున్సిపల్ చైర్మన్, ఓ మాజీ ప్రజాప్రతినిధి సోదరుడికి రూ.కోట్లు


ప్రైవేటు లేఅవుట్‌లో నిర్మాణం జరిగిన బైపాస్

మాచర్లటౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం చేపట్టిన ఔటర్ బైపాస్ నిర్మాణం గత ప్రభుత్వంలో బడాబాబులకు లబ్ధి చేకూరింది. బైపాస్ భూసేకరణలో మాజీ మున్సిపల్ చైర్మన్, ఓ మాజీ ప్రజాప్రతినిధి సోదరుడు రూ.కోట్లు పోగేసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ బైపాస్‌కు ఎన్‌హెచ్ 167 ఏడీ కింద కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారు రూ.89 కోట్లు మంజూరయ్యాయి. శ్రీశైలం రోడ్డు లెప్రసీ కాలనీ సమీపం నుంచి ప్రభుత్వ కళాశాల వెనుకభాగం, గొర్రెలమండి, సాగర్ రోడ్డు, చంద్రవంక మీదగా శివప్రియనగర్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఎలైన్‌మెంట్ సిద్ధం చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి గెజిట్‌కు ముందే ఎలైన్‌మెంట్ సమాచారం తెలుసుకున్న నేతల అనుచరులు భారీగా భూములను తక్కువ ధరకు కొనుగోలు చేశారు. గెజిట్ విడుదల తర్వాత ఆ భూములనే ప్రభుత్వానికి ఇచ్చి పరిహారంతో పాటు మిగిలిన భూములు విక్రయించుకుని భారీగా లబ్ధి పొందారు. మున్సిపల్ మాజీ చైర్మన్ సుమారు 18 ఎకరాల భూమిని అతి తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఎలైన్‌మెంట్‌లో పోగా మిగతా భూములను ఎకరం రూ.80 లక్షల చొప్పున అమ్ముకొని కోట్లకు పడగలెత్తాడు. భూసేకరణలో కొందరికి స్క్వేర్ మీటరుకు రూ.3758 ఇవ్వగా, మరికొందరికి రూ.130 చొప్పున పరిహారం ఇచ్చారు. శివప్రియ నగర్ వద్ద లేఅవుట్‌లోని రూ.720 చొప్పున పరిహారం ఇచ్చారు. ఇండస్ట్రియల్ ఏరియా కింద ఉన్న ఇక్కడ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువే గజం రూ.7 వేల నుంచి రూ.9 వేల వరకు ఉంది. అప్పటి తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ వ్యాల్యూ సర్టిఫికెట్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించగా ఆ ప్లాట్ల యజమానులు కోర్టును ఆశ్రయించారు. ఇక చెన్నకేశవస్వామి దేవస్థానం, ఆంజనేయస్వామి మాన్యం భూములను చాకిరి మాన్యాల పేరుతో భూములు కలిగిన వారి ఖాతాల్లోకి పరిహా రం చేరినట్లు సమాచారం. బైపాస్ భూసేకరణ, భూముల కొనుగోళ్లు, అప్పటి అధికారుల పనితీరుపై విచారణ జరిపితే వాస్తవాలు వెలుగుచూస్తాయని పలువురు బాధితులు కోరుతున్నారు.


సత్తెనపల్లి 21వ వార్డు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణలు ఆవిష్కరించారు.

పిల్లలకు ఇవి నేర్పించాలి..!

పిల్లలు బడిలో చదువుతున్నప్పుడే... తల్లిదండ్రులు వాళ్లకి చిన్న చిన్న ఇంటిపనులు చేయడం నేర్పించాలి. దీనివల్ల పిల్లలకు బాధ్యత, సహాయం చేయడం, ఆత్మవిశ్వాసం, విచక్షణా జ్ఞానం, సంఘటిత శక్తి విలువ అవగతమవుతాయి. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు దాన్ని పరిష్కరించుకునే సామర్థ్యం అలవడుతుంది. పిల్లలకు చిన్నతనంలోనే నేర్పించాల్సిన పనులు ఇవే...

- కూరగాయలు కడగడం-కోయడం, మసాలా దినుసుల వివరాలు- వాటి వినియోగం, వంటగది గట్టు తుడవడం, భోజనం వడ్డించడం, పాత్రలు కడగడం లాంటి పనులను పిల్లలకు చెప్పి చేయించాలి.
- నిద్ర లేవగానే దుప్పట్లు మడతపెట్టడం, పరుపు సర్దడం, ఉతికిన బట్టలు ఆరవేయడం-మడతపెట్టడం, బీరువాలో బట్టలు సర్దడం నేర్పించాలి.
- లైట్లు, ఫ్యాన్లు, టీవీ, సోఫా, అద్దం, ఇంట్లోని అలంకరణ వస్తువులను దుమ్ము లేకుండా తుడవడం నేర్పించాలి.
- ఇల్లు ఊడవడం, వ్యాక్యూమ్ క్లీనర్‌ను ఉపయోగించడం, చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందివ్వడం లాంటివి నేర్పించాలి.
- న్యూస్ పేపర్లు, పుస్తకాలను అరల్లో సర్దడం చూపించాలి.
- ఇంటికి కావాల్సిన కిరాణా సరుకుల లిస్ట్ రాయడం, బజారు నుంచి కూరగాయలు తీసుకురావడం లాంటివి నేర్పించాలి. ధరలు-నాణ్యతలపై అవగాహన కల్పించాలి
- ఇంటికి వచ్చిన అతిథులను పలుకరించడం, ఆదరించడం, గౌరవించడం నేర్పించాలి.
- టూత్‌బ్రష్‌లు, టూత్‌పేస్టు, షాంపూ, సబ్బులు తదితరాలను వినియోగించుకున్న తరవాత వాటిని యథాస్థానంలో ఉంచడం అలవాటు చేయాలి.
- ఇంట్లో బూజులు దులపడం, మొక్కలకు నీళ్ల పోయడం, పరిసరాల్లో చెత్తచెదారం లేకుండా శుభ్రం చేయడం లాంటి పనులు నేర్పించాలి.



వినూత్నం

పచ్చని ప్రకృతి నడుమ గుడారం వేసుకుని ప్రకృతి అందాలను ఆస్వాదించే 'క్యాంపింగ్' గురించి మనందరికీ తెలుసు. అయితే ఈ అనుభవానికి మరింత గ్లామర్‌ను జోడించి, సరికొత్త 'గ్లాంపింగ్' పోకడకు శ్రీకారం చుట్టింది కేరళకు చెందిన ఎలీనా థామస్. కొడైకెనాల్‌కు దగ్గర్లోని పూంబరాయ్ గ్రామంలో 'లక్స్‌గ్లాంప్' ఇకో రిసార్ట్స్‌తో వినూత్న గ్లాంపింగ్ అనుభవాలను పంచుతున్న ఎలీనా 'నవ్య'తో పంచుకున్న విశేషాలివి.

గ్లాంపింగ్‌తో పర్యాటకానికి కొత్త కళ



నాకు చిన్నప్పటి నుంచి కొత్త ప్రదేశాలను సందర్శించడమంటే చాలా ఇష్టం. ఇదే ఆసక్తి పెళ్లయ్యాక కూడా కొనసాగింది. మా వారు యాంటోనీ థామస్‌తో కలిసి యూరప్ మొత్తం పర్యటించాను. నిర్జనమైన చల్లని ప్రాంతాల్లోని గాజు క్యాబిన్లు మొదలు ఆకట్టుకునే ఆల్పైన్ లాడ్జీలు, డోమ్స్, బబుల్ రిట్రీట్స్‌లో కూడా బస చేశాం. కానీ ఇలాంటి అనుభవాన్ని అందించే సౌకర్యవంతమైన బసలేవీ మన దేశంలో నాకు కనిపించలేదు. ఎలాంటి పర్యాటక ప్రాంతానికి వెళ్లినా పూర్తి విలాసవంతమైన హోటళ్లు లేదా ప్రాథమిక వసతులు కూడా లేని క్యాంపింగ్ గుడారాలు మాత్రమే మాకు కనిపించాయి. కానీ పిల్లలతో, పెద్దలతో కలిసి ఒక ప్రశాంతమైన ప్రాకృతిక ప్రదేశంలో కొన్ని రోజులు సురక్షితంగా గడపాలనుకుంటే, అందుకు తగిన ఏర్పాట్లు బసలో ఉండి తీరాలి. ఆ బస అందమైన ప్రకృతి మధ్యలో ఉండాలి. దాన్లో అన్నిరకాల ఆధునిక సదుపాయాలూ ఉండాలి. ఆ ఆలోచనతో గ్లాంపింగ్‌లో భాగంగా 2018లో 'లక్స్‌గ్లాంప్'కు శ్రీకారం చుట్టాం!

> **మాది కేరళలోని త్రిస్సూరు. నేను ఎమ్‌బిఎ చదివాను. మా వారు యాంటోనీ థామస్, బిజినెస్ డెవలపర్. వృత్తి రీత్యా మేం దుబాయ్‌లో స్థిరపడ్డాం! లగ్జరీతో పాటు క్యాంపింగ్ అర్థం స్ఫురించేలా మా ఇకో రిసార్ట్‌కు లక్స్‌గ్లాంప్ అనే పేరును ఎంచుకున్నాం.**

ప్రకృతి, విలాసాలు కలగలసి...

బస కోసం సంప్రదాయ నిర్మాణాలకు బదులుగా డోమ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. అందుకోసం పచ్చని ప్రకృతికి ఆలవాలమైన కొడైకెనాల్, మున్నార్‌లలో లక్స్‌గ్లాంప్‌లను నెలకొల్పాం. దక్షిణ భారతదేశంలో ఇలాంటి డోమ్ నిర్మాణాలు ఎక్కడా లేవు. కాబట్టి ఈ వినూత్నమైన డోమ్ స్ట్రక్చర్స్ నిర్మించడం కోసం ఎంతో కష్టపడ్డాం. ముడి సరుకులన్నిటినీ చైనా, బాలిల నుంచి దిగుమతి చేసుకున్నాం. ఎక్కడా రాజీ పడకుండా, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా కుటుంబమంతా సౌకర్యంగా బస చేయడానికి తగిన ఏర్పాట్లను డోమ్స్‌లో కల్పించాం. ప్రత్యేకించి లక్స్‌గ్లాంప్ కోసం, కొడైకెనాల్‌కు పాతిక కిలోమీటర్ల దూరంలోని పూంబరాయ్ గ్రామాన్ని ఎంచుకోడానికి కూడా ప్రత్యేక కారణం ఉంది. కోలాహలానికి దూరంగా ప్రశాంతమైన పరిసరాలను వెతుక్కుంటూ కొడైకెనాల్ చేరుకున్నప్పుడు మాకీ కొండ ప్రాంతం కనిపించింది. అప్పట్లో ఈ ప్రాంతమెంతో వెనకబడి ఉంది. సరైన రోడ్డు సదుపాయాలు కూడా లేవు. కానీ శ్రమకోడ్చి లక్స్‌గ్లాంప్‌ను నిర్మించిన తర్వాత, పర్యాటకుల తాకిడి పెరగడంతో ఈ గ్రామానికి కొత్త కళ చేకూరింది. ప్రయాణ సదుపాయాలు కూడా పెరిగాయి. కొందరు స్థానికులకు లక్స్‌గ్లాంప్‌లో ఉద్యోగాలు కూడా కల్పించాం.



వైఫై, టివి లేకుండా....

లక్స్‌గ్లాంప్‌లో బస చేసే అతిథులకు కల్తీ లేని ప్రాకృతిక అనుభవాన్ని అందించాలన్నది మా సంకల్పం. కాబట్టి అత్యవసరమైనప్పుడు మినహా వైఫై సదుపాయాలను అందించకూడదని నిర్ణయించుకున్నాం. అతిథులను ప్రకృతికి మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతోనే డోమ్స్ లోపల టివి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయలేదు. భవిష్యత్తులో ఇదే తరహా గ్లాంపింగ్ నిర్మాణాలను భారతదేశంలోని మరిన్ని పర్యాటక ప్రదేశాలకు విస్తరించాలన్నది మా సంకల్పం.

• గోగుమళ్ల కవిత

కస్తూరి పుచ్చకాయ మిల్క్‌షేక్!

వేసవిలో తియ్యని కస్తూరి పుచ్చకాయలు (మస్క్ మిలన్) లభిస్తాయి. వీటిలో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఆరోగ్యానికి మంచిది. వీటికి వేసవి తాపాన్ని తగ్గించే శక్తి కూడా ఉంటుంది. ఈ కస్తూరి పుచ్చకాయతో మిల్క్‌షేక్ ఎలా చేయాలో తెలుసుకుందాం..

తయారీ విధానం

- బాగా పండిన కస్తూరి పుచ్చకాయను తీసుకొని.. దాని లోపల ఉన్న గుజ్జును మిక్సీలో వేసి బాగా తిప్పాలి. దానిలో ఒక గ్లాసు చల్లటి పాలను, తేనెను, పావు స్పూను వెనీలా ఎసెన్స్‌ను వేసి మరో సారి తిప్పాలి.
- దీనిని ఐస్ ముక్కలు వేసిన ఒక గ్లాసులో పోయాలి. మిల్క్‌షేక్ చిక్కగా కావాలనుకొనేవారు పాలను ఫ్రీజర్‌లో పెట్టి .. అది గట్టిపడిన తర్వాత నేరుగా మిక్సీలో వేయవచ్చు.
- పిల్లలకు ఇచ్చే సమయంలో కొద్దిగా ఐస్‌క్రీమ్ వేస్తే రుచి ఇంకా పెరుగుతుంది.



బరువు ఎప్పుడు చూసుకోవాలి..?

మనం సరిగ్గా ఎంత బరువున్నామో తెలియాలంటే విధిగా కొన్ని నియమాలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. వాటి గురించి తెలుసుకుందాం...



- ఉదయం పూట నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో బరువును పరీక్షించుకోవాలి. అప్పుడే సరైన బరువు తెలుస్తుంది.
- వారానికి ఒకసారి బరువును పరీక్షించుకోవడం మంచిది. ప్రతిరోజూ శరీరంలో నీటి శాతం, ఆహారం తీసుకునే విధానం మారుతూ ఉంటాయి. వీటివల్ల బరువులో హెచ్చు తగ్గులు కనిపించవచ్చు. కాబట్టి ప్రతిరోజూ బరువు చూసుకోకూడదు.
- ప్రతీ వారం... ఒకే రోజున ఒకే సమయానికి ఒకే దుస్తులు ధరించి పరీక్షించుకుంటే కచ్చితమైన బరువు తెలుస్తుంది.
- నెలసరి సమయంలో హార్మోన్ల మార్పుల కారణంగా శరీరంలో నీరు నిలుస్తుంది. కడుపు ఉబ్బరంగా కూడా అనిపిస్తూ ఉంటుంది. ఈ సమయంలో బరువు చూసుకోకూడదు.
- మలబద్ధకం ఉన్న సమయంలో కూడా బరువు చూడకూడదు. తరచూ నీళ్లు తాగుతూ పీచుపదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటూ సమస్య తీరిన తరవాత మాత్రమే బరువు చూసుకోవాలి.
- రాత్రి పూట పడుకునేముందు బరువు చూడకూడదు.
- భోజనం చేసిన వెంటనే బరువు పరీక్షించుకోకూడదు. తిన్న తరవాత కనీసం పన్నెండు నుంచి ఇరవై గంటలు ఆగిన తరవాతే బరువు చూసుకోవాలి.

అందమైన చర్మం కోసం పానీయాలు..!

సరైన పోషకాలు అందినప్పుడే చర్మం అందంగా కనిపిస్తుంది. ఈ వేసవిలో ఆరోగ్యకరమైన పానీయాలు సేవించి చక్కని చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. చర్మాన్ని మెరిపించే పానీయాలు ఇవే...

- ఎండాకాలంలో తేనె కలిపిన గ్రీన్ టీ తాగడం మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని టాక్సిన్లను బయటికి పంపుతాయి. దీంతో చర్మం మృదువుగా మారుతుంది.
- ఒక గ్లాసు నీటిలో రెండు చెంచాల నిమ్మరసం, ఒక చెంచా అల్లం రసం కలుపుకుని తాగితే చర్మానికి కొత్త కాంతి లభిస్తుంది.
- ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లలో ఒక చెంచా కలబంద జ్యూస్ కలుపుకుని తాగితే చర్మం తేమగా ఉంటుంది. ఎండ వల్ల కమిలిన చర్మం యథాస్థితికి వస్తుంది. ముఖం మీద మొటిమలు రావు.
- ఒక గ్లాసు వేడి నీళ్లలో చిటికెడు పసుపు వేసుకుని తాగితే చర్మం బిగుతుగా మారుతుంది. పసుపులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను నిరోధిస్తాయి.
- వేసవికాలంలో వారానికి రెండుసార్లు నారింజ రసం తాగుతూ ఉంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరిగి చర్మం మీద ముడతలు మాయమవుతాయి.
- ప్రతిరోజూ క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల ఎ, కె, సి విటమిన్లు అంది చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది.
- పుచ్చకాయలో ఎక్కువగా నీరు ఉంటుంది. కొద్దిగా ఫైబర్, గ్లూకోజ్ తదితరాలు కూడా ఉంటాయి. తరచూ పుచ్చకాయ రసం తాగుతూ ఉంటే చర్మం ఛాయగా ఉంటుంది.
- ప్రతిరోజూ కీర దోస జ్యూస్ తాగితే...చర్మం పొడిబారకుండా ఉంటుంది.



ఆత్మస్థైర్యమే ఆయుధంగా...

బాల్యమంతా కష్టాలు... వైవాహిక జీవితం క్షణక్షణం నరకం. 34 ఏళ్ల వయసులో ముగ్గురు పిల్లలతో వీధిన పడిన నీతా... విధిని ఎదిరించి నిలిచారు. పురుషుల ఆధిపత్యం ఉన్న రవాణా రంగంలో... పదమూడు బస్సుల యజమానిగా తనదైన గుర్తింపు సాధించారు. సమాజ సేవలో కూడా 'నేను సైతం' అంటున్న నీతా ప్రయాణం గురించి ఆమె మాటల్లోనే...

"చిన్న వయసులో నా తోటి పిల్లలను చూస్తే నాకు చాలా అసూయగా ఉండేది. వారిలో వెల్లివిరిసే సంతోషం నాకు లేనందుకు బాధ కలిగేది. ఎందుకంటే... ఏ రోజూ రాత్రి మా అమ్మ చేతుల్లో తన్నులు తినకుండా, ఏడవకుండా నేను నిద్రపోలేదు. మా నాన్న రోజూ తాగి వచ్చి అమ్మను కొట్టేవాడు. అతణ్ణి ఎదిరించలేని నిస్సహాయతను అమ్మ నా మీద ప్రదర్శించేది. నేను పుట్టకపోయినట్టైతే... తను ఎప్పుడో ఈ లోకాన్ని వదిలేసేదాన్ని అని అనేది. నాకు ఆరేళ్ల వయసున్నప్పుడు... నాన్న వేధింపులు భరించలేక ఆమె ఆత్మహత్య చేసుకుంది. నాన్న నన్ను పెంచలేనంటూ మా తాతయ్య ఇంట్లో వదిలేశాడు.



నిత్యం వేధింపులే...

మాది మహారాష్ట్రలోని ఒక పల్లెటూరు. బడికి వెళ్లింది తక్కువే. అయితే చదవడం, రాయడం బాగానే నేర్చుకున్నాను. పెద్ద చదువులు చదివించే స్థోమత మా తాతయ్యకు లేదు. పద్నాలుగేళ్ల వయసులో నాకు పెళ్లి చేసి భారం దించుకున్నారు. అప్పటికి నా భర్తకు ఇరవై రెండేళ్లు. ఏడాదికే మొదటి బిడ్డను కన్నాను. ముంబయిలోని అత్తవారింటికి వెళ్లాక... నా బతుకూ మా అమ్మలాగే అయింది. నా భర్త కూడా రోజూ తాగేసి వచ్చేవాడు. నన్ను నానా మాటలతో వేధించేవాడు. దుర లవాట్ల కారణంగా అతనికి పని దొరికేది కాదు. దాంతో డిప్రెషన్‌కు గురయ్యాడు. మాకు ముగ్గురు పిల్లలు. ఒక మురికివాడలో మా నివాసం. కుటుంబ పోషణ భారం నా మీదే పడింది. ఒక స్కూల్‌లో ఆయాగా చేరాను. స్కూల్ బస్సులో పిల్లలను ఇళ్ళ దగ్గర నుంచి బడికి తీసుకువెళ్లి, తిరిగి వారి ఇళ్ళ దగ్గర దింపడం నా బాధ్యత. ఆ సమయంలోనే తోటి ఆయాల దగ్గర స్కూటర్ నడపడం నేర్చుకున్నాను. నా ఉత్సాహం చూసి... స్కూల్ వ్యాన్లు, బస్సులు నడపడం అక్కడి డ్రైవర్లు నేర్పించారు. ఇదంతా నా భర్తకు నచ్చలేదు. ఆయా పని మానేయాలని గొడవ చేసేవాడు. నిత్యం శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. ఇదే పరిస్థితి కొనసాగితే... పిల్లల బతుకు కూడా నా మాదిరిగానే అవుతుందనుకున్నాను. వారికి మంచి భవిష్యత్తు కావాలంటే ఈ వాతావరణంలో వాళ్ళు పెరగకూడదనిపించింది. అలా పెళ్ళైన ఇరవై ఏళ్ళ తరువాత నా భర్తను విడిచి పెట్టాలని నిశ్చయించుకున్నాను.

ఎనిమిదేళ్ళ శ్రమ

భర్తను వదిలి వచ్చాక ఎన్నో ఇబ్బందులు ఎదురైనా... ఏనాడూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు. నేను నేర్చుకున్న డ్రైవింగ్ నాకు ఆసరాగా నిలిచింది. లైసెన్స్ తీసుకున్నాను. నేను పని చేస్తున్న స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి... వ్యాన్ డ్రైవర్‌గా కొత్త జీవితం మొదలుపెట్టాను. నా భర్త, అతని మిత్రులు నన్ను రకరకాలుగా వేధించారు. అనరాని మాటలెన్నో అన్నారు. డ్రైవర్‌గా పనిచేసే మహిళ అంటే సమాజానికి కూడా చిన్నచూపు ఉంటుంది. అయినా నేను కుంగిపోలేదు. పని ఉండని సమయాల్లో నా పిల్లలతో కలిసి చదువుకోవడం మొదలుపెట్టాను. బ్యాంక్ అధికారులను కలిసి, నా కథ చెప్పాను. వ్యాన్ కొనుగోలు చేయడానికి రుణం ఇవ్వాలని కోరాను. మా స్కూల్ యాజమాన్యం హామీతో రుణం మంజూరయింది. కొత్త ప్రయాణం ఆరంభమయింది. నా భర్తతో విడాకులు తీసుకున్నాను. పిల్లల చదువుకు, మేము జీవించడానికి అయ్యే ఖర్చులు మినహా... మిగిలిన డబ్బును పొదుపుచేశాను. అప్పును సకాలంలో తీర్చడంతో... బస్సు కొనుగోలుకు రుణం దొరికింది. అప్పుడే 'శ్రీ నీతా ట్రావెల్స్' పేరిట ఒక సంస్థను ప్రారంభించాను. దాదాపు ఎనిమిదేళ్ళపాటు నేను పడ్డ శ్రమ ఫలితాన్ని ఇచ్చింది. ఇప్పుడు మా ట్రావెల్స్ ద్వారా పదమూడు బస్సులు నడుపుతున్నాను. ఎక్కువశాతం బడిపిల్లల కోసమే తిరుగుతాయి. వాటిద్వారా ముప్పై మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాను.



ధైర్యంగా నిలబడాలి...

మరోవైపు నేను నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరింది. నా పిల్లలు బాగా చదువుకున్నారు. మా అబ్బాయి కెనడాలో స్థిరపడ్డాడు. అమ్మాయిలిద్దరూ నాకు వ్యాపారంలో సాయం చేస్తున్నారు. నేను డిగ్రీ పూర్తి చేశాను. మా ట్రావెల్స్‌కు సంబంధించిన అన్ని వ్యవహారాలు నేనే చూస్తాను. 'నీతా ఫౌండేషన్' పేరుతో ఒక సంస్థను స్థాపించి... పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. ఇప్పుడు నన్ను కలిసే అమ్మాయిల్లో చాలామంది నేనే వారికి స్ఫూర్తి అని చెబుతూ ఉంటారు. మీలా ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ ఉంటామంటారు. ధైర్యంగా నిలబడితే అనుకున్నవి సాధించగలమని నేను చెబుతాను. పెళ్ళి అనేది మహిళలకు అంతిమ గమ్యంగా సమాజం పరిగణిస్తుంది. వైవాహిక జీవితంలో హింసకు గురైనవారిలో ఎంతోమంది దాన్ని మౌనంగా భరిస్తున్నారు. లోకం ఏమనుకుంటుందోననే భయం, ఆర్థికపరమైన అభద్రత, పిల్లల భవిష్యత్తుపై బెంగ... ఇలా దీనికి ఎన్నో కారణాలున్నాయి. తలరాతను తిట్టుకుంటూ, కష్టాలను భరించినంత కాలం... జీవితం మరింత దుర్భరంగా మారుతుందే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. విధిని ఎదిరించి పోరాడితేనే గెలుపు అందుతుంది. దానికి నేనే ఉదాహరణ."

అల్లంతో కొలెస్ట్రాల్‌కు చెక్

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ చేరడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా రక్తప్రసరణ వ్యవస్థ మందగిస్తుంది. దీంతో శరీర భాగాలకు రక్తాన్ని పంపడం కోసం గుండె ఎక్కువగా కష్టపడాల్సి వస్తుంది. క్రమంగా గుండె బలహీనమవుతుంది. ఇలాంటి పరిస్థితులకు కారణమైన చెడు కొలెస్ట్రాల్‌ను నివారించడానికి అల్లం ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అల్లాన్ని ఎలా వాడాలో తెలుసుకుందాం...



- అల్లాన్ని శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కోసి మెత్తని పేస్టులా చేయాలి. ఒక గిన్నెలో ఒక గ్లాసు నీళ్ల పోసి అందులో ఒక చెంచా అల్లం పేస్టు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని బాగా మరిగించి గ్లాసులో పోసుకుని మెల్లగా తాగాలి. ఇలా వారానికి రెండుసార్లు తాగుతూ ఉంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.
- స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో ఒక గ్లాసు నీళ్ల పోసి అయిదు అల్లం ముక్కలు వేసి బాగా ఉడికించాలి. తరవాత ఈ నీళ్లను గ్లాసులోకి వడబోసి అందులో మూడు చెంచాల నిమ్మరసం కలుపుకొని తాగాలి. వారానికి ఒకసారి ఇలా తాగితే గుండె సిరల్లో పేరుకున్న కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.
- ఒక అంగుళం పొడవున్న అల్లం ముక్కను సన్నగా తురమాలి. ఈ అల్లం తురుములో ఒక చెంచా బెల్లం పొడి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తింటే శరీర భాగాల్లో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. బెల్లానికి బదులు తేనె కూడా కలుపుకోవచ్చు.
- అల్లాన్ని చిన్న ముక్కలుగా కోసి కొద్దిగా ఆరబెట్టాలి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో రెండు అల్లం ముక్కలను నోట్లో వేసుకుని నములుతూ రసాన్ని మెల్లగా మింగాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకోదు. గుండె ఆరోగ్యంగా పనిచేస్తుంది.
- ఉదయాన్నే టీ పెట్టుకునేటప్పుడు అందులో చిన్న అల్లం ముక్కను కచ్చాపచ్చాగా దంచి వేయాలి. ఈ అల్లం టీ తాగడం వల్ల కూడా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఏర్పడదు. ఒక గ్లాసు మజ్జిగలో కొద్దిగా అల్లం తురుము కలుపుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది.

అక్రమ మట్టి తవ్వకాలపై విజిలెన్స్ దాడులు

3 పొక్లెయినర్లు, 18 ట్రాక్టర్లు స్వాధీనం

గుంటూరు సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మంచినీటి చెరువుల్లో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కన్నెర్ర చేసింది. ఆదివారం పలు ప్రాంతాల్లో ఏక కాలంలో అధికారులు దాడులు నిర్వహించారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ



ఉన్నవ గ్రామంలో మట్టి తవ్వకాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

గ్రామంలోని ఆచార్యుల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు గుర్తించారు. ఎటువంటి అనుమతి పత్రాలు చూపించకపోవడంతో 3 పొక్లెయినర్లు, 18 ట్రాక్టర్లను స్వాధీనం చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ పి.శివాజీ మాట్లాడుతూ మట్టి అక్రమ తవ్వకాలను ఊరుకోబోమని హెచ్చరించారు. మైనింగ్ శాఖ అనుమతి లేకుండా తవ్వకాలు జరిపితే క్రిమినల్ కేసులు నమోదుకు సిఫార్సు చేస్తామన్నారు. ఈ దాడుల్లో మైనింగ్ జియాలజిస్ట్ అనిల్ బాబు, అగ్రికల్చరల్ ఆఫీసర్ ఆదినారాయణ, మైన్స్ అండ్ జియాలజీ అధికారిణి నాగిని పాల్గొన్నారు.

నీటి తొట్టెలో పడి మూడేళ్ల బాలుడి మృతి

వెల్దుర్తి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నీటి తొట్టెలో పడి మూడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని మిట్టమీదపల్లెలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆవుల శశిధర్‌రెడ్డి, మౌనిక కొడుకు నిహాస్‌రెడ్డి. శనివారం రాత్రి మౌనిక స్నానానికి వెళ్లగా నిహాస్‌రెడ్డి ఆడుకుంటూ మరుగుదొడ్డి బయట ఉన్న మూడు అడుగుల నీటి తొట్టె వద్దకు వెళ్లాడు. అందులోని బంతిని తీసేందుకు ప్రయత్నించి తొట్టిలో పడిపోయాడు. తల్లి మౌనిక బయటకు వచ్చి చూసేసరికి కొడుకు తొట్టిలో పడి ఉండడాన్ని గమనించింది. హుటాహుటిన వైద్యుని వద్దకు తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి మృతిచెందినట్లు నిర్ధారించారు. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రొయ్యల చెరువు కట్టను చదును చేసే క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని అలకాపురంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. గ్రామ శివారు సమీపంలో బేతాళం వెంకటకృష్ణంరాజుకు రొయ్యల చెరువులో మధ్యాహ్నం ట్రాక్టర్‌తో డ్రైవర్ అక్కల కనకారెడ్డి కట్టను చదును చేస్తున్నాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి రొయ్యల చెరువులో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కనకారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చందోలు ఎస్‌ఐ ఎంవీ శివకుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని చినపులుగువారిపాలెం గ్రామానికి చెందిన అక్కల కనకారెడ్డి (50) అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్‌ఐ తెలిపారు. కనకారెడ్డి మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఉపాధి కూలీలకు ఊరట

● విడుదలైన వేతన బకాయిలు రూ.51.37 కోట్లు ● నేటి నుంచి కార్మికుల ఖాతాలకు సొమ్ము జమ

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి):

ఉపాధి కూలీలకు వేతన బకాయిలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం నుంచి రెండు రోజుల్లో కూలీల ఖాతాలకు నగదు జమచేయనుంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రూ. 51.37 కోట్లు వేతన బకాయి ఉంది. జనవరి 15 నుంచి ఇప్పటి వరకు పనులు చేసిన కూలీలకు వేతనాలను చెల్లించలేదు. చేసిన పనికి రెండు రోజుల్లో ప్రతి కూలీకి సొమ్ము వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయాలి. చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది.గతేడాది కూడా రెండు దఫాలుగా నెలల తరబడి వేతనాలు నిలిచిపోయాయి. ఈ ఏడాది కూడా మూడు నెలలకు పైగా వేతనాల చెల్లింపులు జరగలేదు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి వేతన బకాయిలను విడుదల చేసింది. దీంతో కష్టజీవులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కల్లా ప్రతి ఒక్కరి ఖాతాలో బకాయిలను జమ చేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పల్నాడు జిల్లాకు రూ.19.86 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ.8.69 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.22.82 కోట్లు వేతన బకాయిలు ఉన్నాయి.

రూ.154.46 కోట్లు కోసం కొంత కాలం ఆగాల్సిందే..

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన రహదారులు, మురుగు కాల్వలు, పాఠశాలల ప్రహరీల నిర్మాణ పనులు చేపట్టారు. గోకులం షెడ్లు తదితర పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు పూర్తిగా నిలిచిపోయాయి. కూలీల సొమ్ము చెల్లించిన ప్రభుత్వం మెటీరియల్ బిల్లుల చెల్లింపుల కోసం కొంత కాలం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారం రోజుల్లో ఈ బకాయి కూడా విడుదల కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. పల్నాడు జిల్లాలో రూ.80.49 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ. 58.18 కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.15.79 కోట్లు బిల్లులు చెల్లించాలి. కమిటీల పర్యవేక్షణలో చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులు జాప్యం జరుగుతుండటంతో నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఉపాధి పనుల్లో కార్మికులు

అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

● కనపర్తి ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. వికాస్ నగర్‌లోని ఆయన కార్యాలయం నుంచి లాడ్జి సెంటర్ వరకు టీడీపీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన వేదిక మీద కేకును గుంటూరు పశ్చిమ, తూర్పు ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, మొహమ్మద్ నసీర్, పెమ్మసాని రవి శంకర్, డేగల ప్రభాకర్ చేతుల మీదుగా కట్ చేశారు.డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యేలు క్షీరాభిషేకం చేశారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి గుమ్మడి కాయతో దిష్టి తీశారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి, పెమ్మసాని చేతుల మీదుగా మహిళల కు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక అయితే, ఆత్మవిశ్వాసానికి, అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. తెలుగు ప్రజల గుండెల్లో చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఆయన్ను అక్రమంగా అరెస్టు చేసి 55 రోజులు జైల్లో నిర్బంధించినపుడు ప్రపం చ వ్యా ప్తంగా వెల్లువెత్తిన నిరసనలు ఆయన సత్తా ఏంటో తెలియజేశాయని గుర్తుచేశారు. నసీర్ మాట్లాడుతూ సామాన్యుడైన తనకు టిక్కెట్ ఇచ్చి గెలిపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బడుగు, బలహీన వర్గాల వారికి అన్నీ విధాలా న్యాయం చేసిన వక్తి చంద్రబాబు అని భావోద్వేగమయ్యారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌ని జగన్ అన్ని విధాల భ్రష్టు పట్టించాడని, సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడిన పెట్టి.. చెడిపోయిన వ్యవస్థలను బాగు చేసేందుకు దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. సీఎం పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు కనపర్తిని ఎమ్మెల్యేలు స త్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు డేగల ప్రభా కర్, పిల్లి మాణిక్యరావు, నాయకులు మద్దిరాల మ్యానీ, అడకా శ్రీను, కార్పో రేట ర్లు వేములపల్లి శ్రీరామ ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, య ల్లావుల అ శోక్, నూకవరపు బాలాజీ, స్మితా పద్మజ, భారతి, నాయకులు మదమంచి శ్రీనివాస్, పఠాన్ అస్మతుల్లా, పేరం సంతోష్ రెడ్డి, చంద్రగిరి బాబు, యాకో బు వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు

పెదకాకాని, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెదకాకాని మండలం నంబూరు గ్రామం ఎస్టీ కాలనీలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజి



వర్సిటీ మెయిన్ గేట్ వద్ద కేక్ కట్‌చేస్తున్న వర్సిటీ సిబ్బంది

స్ట్రార్ ఆచార్య జి.సింహాచలం పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. విశిష్ట అతిథి వర్సిటీ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను అద్భుతమైన రీతిలో చక్కదిద్దడంలో సీఎం చంద్రబాబు ప్రణాళికలు సత్ఫలి తాలిస్తున్నన్నారు.స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా ఆయన జీరో పావర్టీ కోసం పీ-4 విధానాన్ని రూపొందించారని వివరించారు. స్కోప్ ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను అభినందించారు. అనంతరం సీఎం జన్మదిన కేకును కట్ చేశారు. పేదలకు నూతన వస్త్రాలు బహూకరణ, భోజన వితరణ కార్యక్రమాలు జరిగాయి. వర్సిటీ సిబ్బంది కోడూరి కనకరాజు, ఎన్.కోటేశ్వరరావు, బి.రత్తయ్య, వాసు, చారి, శ్రీను, మేక ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లలో డీసీఎం విస్తృత తనిఖీలు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రైల్వే డీసీఎం కె.కమలాకర్‌బాబు గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మాచర్ల, మంగళగిరి, రేపల్లె రైల్వేస్టేషన్లలో పర్యటించి ప్రయాణికులకు లభిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ప్రయాణికులకు సౌకర్యార్థం స్వచ్ఛంధ సంస్థల సహకారంతో చల్లని తాగు నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయించారు. ఈస్టర్ పండుగ కావడంతో మాచర్ల రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం జీఆర్‌పీ అధికారులతో డీసీఎం సమీక్ష నిర్వహించారు. ఆకతాయిలు రైళ్లపై రాళ్లు రువ్వడం వంటి ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. రైళ్లలో దొంగతనాలను నిరోధించాలని, పశువుల యజమానులతో తరచుగా అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి, రైల్వే ట్రాక్‌కు సమీపంలోకి వాటిని తీసుకురాకుండా స్వీయ నియంత్రణ పాటించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీలు పి.ప్రభాకర్‌రావు, అక్కేశ్వరరావు, సీఐ షేక్ నఫీజ్ పాల్గొన్నారు.



జీఆర్‌పీ అధికారులతో డీసీఎం కమలాకర్‌బాబు

ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్న వ్యక్తికి రిమాండ్

దుర్గి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు హాజరయ్యేందుకు వెళ్తున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వాహనాన్ని తన కారు అడ్డంగా పెట్టి అడ్డుకున్న వ్యక్తిని దుర్గి పోలీసులు అరెస్ట్ చేశారు. దుర్గి ఎస్‌ఐ సుధీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం మండల కేంద్రమైన దుర్గిలో ఏర్పాటు చేసిన సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి బయలు దేరారు. దుర్గి మిర్చి యార్డు దాటగానే మాచర్ల పట్టణానికి చెందిన షేక్ జాకీర్ తన ఇన్నోవా కారుతో వేగంగా వెళ్తూ ఎమ్మెల్యే కారును క్రాస్ చేశాడు. అనంతరం దుర్గి మెయిన్ రోడ్డు వద్ద ఉద్దేశపూర్వకంగా తన కారును అడ్డుగా ఉంచాడు. ఎస్కార్ట్‌గా ఉన్న దుర్గి ఎస్‌ఐ సుధీర్‌కుమార్ కారును అడ్డు తీయాలని కోరగా జాకీర్ దురుసుగా వ్యవహరించాడు. దీంతో జాకీర్‌ను ఎస్‌ఐ అరెస్ట్ చేసి, మాచర్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్ 15 రోజుల రిమాండ్ విధించారు. దీంతో జాకీర్‌ను గురజాల సబ్ జైలుకు తరలించారు.

నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

- భారత్ జోడో అభియాన్ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్



గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో అధికా రంలో వున్న బీజేపీ ప్రభుత్వం తలపెట్టిన లోక్‌సభ నియోజకవర్గాల పున ర్విభజన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ దేశాన్ని ముక్కలుగా చేసే ప్రమా దంలోకి నెట్టివేస్తుందని స్వరాజ్ ఇండియా భారత్ జోడో అభియాన్ వ్యవస్థాపకుడు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ సభ్యుడు యోగేంద్ర యాదవ్ అన్నారు.ఆదివారం గుంటూరులో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన-దుష్ఫలితాలు అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి యోగేం ద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. మన భారతదేశం భిన్న భాషలతో భిన్న మతాలతో భిన్న భౌగోళిక స్వరూపాలతో వెలుగొందుతూ ఐకమత్యంగా ప్రపంచపటంలో ఉన్నతంగా కొనసాగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులలో మన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వారి ఆధిపత్య ధోరణితో అందరి స్వేచ్ఛను అణగదొక్కేలా కుట్ర జరుగు తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల పునర్విభజనపై మౌనం వహిస్తూ రాష్ట్రాలపై బీజేపీ శాశ్వత ఆధిపత్య ధోరణికి మద్దతు పలుకుతూ, దక్షిణాది ప్రాంతాల భవిష్యత్తు హక్కులని కాలరాస్తున్నారని ఘాటుగా విమర్శించారు. భారత దేశంలో ఫెడరల్ వ్యవస్థ సజీవంగా కొనసాగించాలంటే 543 లోక్‌సభ స్థానాలన శాశ్వతంగా యథాస్థితిలో ఉంచాలన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను ఆయుధాలుగా మార్చుకొని ప్రతిపక్ష పార్టీలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు.ఈ కార్య క్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, బీపీ మండల్ సేన రాష్ట్ర నేత డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యేలు మస్తాన్ వలీ, డొక్కా మాణిక్య వరప్రసాద్, ప్రముఖ న్యాయవాది చందోలు శోభారాణి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆనందం 'కొలువు'దీరింది

- మెగా డీఎస్సీ విడుదలపై అభ్యర్థుల్లో హర్షాతిరేకం
- ఏళ్లుగా ఎదురు చూస్తూ.. శిక్షణ
- 2018 టీడీపీ ప్రభుత్వంలో.. మళ్లీ ఇప్పుడే..

గుంటూరు (విద్య) ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏళ్లగా టీచర్ కొలువులకు ఎదురు చూపులు చూస్తూ.. కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగుల్లో మెగా డీఎస్సీ విడుదల పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అంటూ ఊ రించింది. చివరకు అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లింది. అయితే కూటమి ప్ర భుత్వం కొలువుదీరిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ విడుదలపైనే చేశారు. సాంకేతిక కారణాల వల్ల నోటిఫికేషన్ కొంత జాప్యం అయినా ఎట్టకేలకు మెగా డీఎస్సీ ప్రకటన విడుదలైంది.



డీఎస్సీపై నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన నిరుద్యోగులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో టీచర్ పోస్టులు ఇలా..

గత టీడీపీ ప్రభుత్వం 2018లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, పరీక్షలు నిర్వహించింది. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 8వేల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. తాజా కూటమి ప్రభుత్వమే మెగా డీఎస్సీకి నగారా మోగించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయనుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వాటా 1,134 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జడ్పీ, మండల పరిషత్, మున్సిపల్ యాజమాన్యాలకు సబ్జెక్టుల వారీగా ఇప్పటికే పోస్టుల వివరాలు వెలువడ్డాయి. ఆయా యాజమాన్యాల ఆధ్వర్యంలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు 42, హిందీ 57, ఇంగ్లిష్ 69, గణితం 35, ఫిజికల్ సైన్స్ 58, బయోలాజికల్ సైన్స్ 86, సోషల్ స్టడీస్ 109, ఫిజికల్ ఎడ్యుకేషన్ 166, ఎస్జీటీ 521 పోస్టులు బోధన చేయనున్నారు. గిరిజన సంక్షేమశాఖ పాఠశాలల్లో మరో 16 పోస్టులు భర్తీచేస్తారు.

దార్శనికుడు సీఎం చంద్రబాబు: కేంద్రమంత్రి పెమ్మసాని

గుంటూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలను అందరికంటే ముందుగా గుర్తించి, అందుకు అనుగుణమైన పథకాలు, విధానాలను రూపొందించే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో జోన్ -5 ఇన్‌చార్జి ముఖ్యమంత్రి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కేంద్ర మంత్రితో పాటు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, ఏపీ ఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, నగర ఇన్ చార్జి మేయర్ షేక్ సజిలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అద్యంతం స్ఫూర్తిదాయకమన్నారు. తన విద్యార్థి దశలోనే విశిష్ట నాయకత్వ లక్షణాలు ప్రదర్శించారని కొనియాడారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి అమరావతిని అభివృద్ధి పథంలో చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యే నసీర్, ఇన్‌చార్జి మేయర్ సజిలా, డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధి చెందాలన్నా, పేద బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి సాధించాలన్నా.. ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు : ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర చరిత్రను దేశం నలు మూలల చాటేలా కృషి చేస్తున్న దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా పట్టణ టీడీపీ కార్యాల



మాచవరంలో చంద్రబాబు పుట్టిన రోజు కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

యంలో వేడుకలలో ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. అనంతరం యరపతినేని మాట్లాడుతూ రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందడంలో చంద్రబాబు కృషే కీలకపాత్ర అన్నారు. బిల్‌గేట్స్‌కు, బిల్‌క్లింటన్‌కు అయినా ఆంధ్రప్రదేశ్ అంటే చంద్రబాబు అనే గుర్తుకు వస్తుందన్నారు. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి లేదన్నారు. మెగా డీఎస్సీతో వేలాదిమందికి నిరుద్యోగ సమస్య తొలగనున్నదన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో, గ్రామీణ ప్రాంతాలలో కూటమి నేతలు కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సాయివృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో చైర్‌పర్సన్ కొత్త వెంకటసుబ్బారావు, పాండురంగ శ్రీను, తురకా వీరస్వామి, షేక్ బాబావలి, కనిగిరి శ్రీను, కోట హరి, గండికోట వెంకటేశ్వర్లు, బడిగుంచల వెంకటేశ్వర్లు, పణితి రవి, పిల్లి చెన్నారావు, వడ్లవల్లి సాంబశివరావు, కొమ్మినేని రామచంద్రరావు, ఎల్‌వీఆర్, వున్నం సురేష్, ముప్పాళ్ల సాంబయ్య, రామ్మూర్తి, సయ్యద్ అమీర్‌అలి, మందా డేవిడ్, కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాశింసైదా, మేకల రాంబాబు, జొన్నలగడ్డ శ్రీను, బొల్లా శ్రీను, నల్లపాటి నెహ్రూ, కార్ సైదా, మేకల సాంబశివరావు, యడ్లపల్లి శివ, నారాయణ, కొక్కెర కొండలు, గుడె విష్ణు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

దుర్గి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దుర్గిలోని బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 యేళ్ల వయసులో రాష్ట్రాన్ని అభివృద్ధిలో పెట్టిస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీతాశంకర్, మేకల దాసు, లింగా రమేష్, మాగులూరి నారయ్య, లింగా బ్రహ్మయ్య, జానకి రామయ్య, కటకం రామారావు, వెలిదండి శ్రీనివాసరావు, జక్కా కొండలు, రాయపాటి శ్రీను, సైదులు, శెట్టిపల్లి నరసింహారావు, శ్రీరాం కాశిబాబు, వంకమళ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దుర్గిలో చంద్రబాబు పుట్టినరోజు కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

పాలీ క్లినిక్‌ను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

గుంటూరు సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జీ రామకృష్ణ ప్రసాద్ గుంటూరు కొత్తపేటలోని పాలీ క్లినిక్ ను ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ నెల 14 వ తేదీన నగరంలో ని ఏటుకూరు బైపాస్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కోడె ను జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ చొరవతో పాలీ క్లినిక్ లో చేర్చి వైద్య సేవలు అందిస్తున్నారు.ఆ కోడెకు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి ఓ నరసింహారావు నేతృత్వంలో ప్రముఖ సర్జన్ ఎల్ నాగేశ్వరరావు ప్రత్యేక శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం కోడెను ఆసుపత్రి ఇన్ పేషంట్ వార్డులో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. దానిని చూసేందుకు జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ గత మంగళవారం కూడా పాలీ క్లినిక్ కు రావటం జరిగింది. మళ్ళీ ఆదివారం రెండో సారి కూడా అక్కడ కు వచ్చిన ఆయన కోడె ను పరిశీలించి, వివరాలు అడిగీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ఆర్ రత్న జ్యోతి ఇతర పశువైద్యులు పాల్గొన్నారు.



పాలీ క్లినిక్‌లో ఉన్న కోడెను ఆప్యాయంగా నిమురుతున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 514.80 అడుగులు ఉంది. ఇది 139.96 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 1350, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 1350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ

మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

అభివృద్ధి ప్రదాత చంద్రబాబునాయుడు

● సీఎం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి

మాచర్లటౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉన్నతికి నిరంతర శ్రామికుడు, అభివృద్ధిలో అలుపెరగని కృషీవలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వడ్డే ఓబన్న సెంటర్‌లో టీడీపీ నేతలు ఏర్పాటుచేసిన సీఎం జన్మదిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. విజయపురిసౌత్‌లో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడారు. జగన్‌రెడ్డి సృష్టించిన విధ్వంసం నుంచి ఉన్నతి వైపు ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. వైసీపీ పాలనలో డీఎస్సీ ఇవ్వకపోగా.. జాబ్‌క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులను నిండా ముంచారని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, యెనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, నేరేటి వీరాస్వామి, మున్నా రాంబాబు, కజ్జం సైదయ్య, వజ్రం నాయక్, కంభంపాటి అనిల్, జనసేన నాయకుడు కొమెర లాలాకృష్ణ, బీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి, అన్వర్, ఎం.అంజి, జి.శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

వెల్దుర్తి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జూలకంటి కేక్ కట్ చేసి, పంచిపెట్టారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. శిరిగిరిపాడులో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి కేక్‌కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మండలంలోని ఉప్పలపాడు పీహెచ్‌సీని సందర్శించి నూతన భవనాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు

మాచర్లలో విధ్వంసానికి వైసీపీ కుట్ర

కారంపూడి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజకవర్గంలో విధ్వంసాలు సృష్టించేందుకు వైసీపీ కుట్ర పన్నుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అంకాళమ్మ సెంటర్లో ఏర్పాటుచేసిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు తమ నేతలను పిలిపించుకొని.. టీడీపీ నేతల సంగతి చూద్దాం అంటూ అరాచకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో అలజడులు సృష్టించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కారంపూడిలో విధ్వంసం సృష్టించడంతోపాటు పోలీసుఅధికారిపై దాడులకు పూనుకున్నారని, అటువంటి వ్యూహాన్నే మరలా వైసీపీ నేతలు పన్నుతున్నారన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు బొల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, జిల్లా అధికారప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు కె.నాగలక్ష్మిరెడ్డి, సీనియర్ నేత కర్నా సైదారావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శెట్టి హనుమంతురావు, జనసేన నేత బూసా రామాంజినేయులు, ఇన్‌చార్జి సర్పంచ్ సరస్వతిబాయి బాలునాయక్, వాణిజ్య విభాగం రాష్ట్రకార్యదర్శి పంగులూరి పుల్లయ్య, ఆర్యవైశ్యసంఘ నేత ఎస్‌పీఆర్ కృష్ణ, బీసీ జిల్లా కన్వీనర్ గోరంట్ల నాగేశ్వరరావు, లింగాల శ్రీనివాసరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు చిన రత్తయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ..

రెంటచింతల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, అతిధూతల వృద్ధాశ్రమంలో రాష్ట్ర శిల్పారామం చైర్మన్ చేరెడ్డి మంజులారెడ్డి నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.



రెంటచింతల: ఆశ్రమంలో పండ్లు పంచుతున్న మంజులారెడ్డి

● గురజాలటౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు.

చెన్నకేశవస్వామికి పూజలు

మాచర్లటౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామిని వేడుకున్నారు. అనంతరం కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



కారంపూడిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



గుడిపూడిలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు, ఎమ్మెల్యే కన్నా తదితరులు



మంత్రి అచ్చెన్నాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందిస్తున్న యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి, శ్రీనివాసరావు దంపతులు

మార్కెట్ కమిటీలను బలోపేతం చేస్తాం

● రైతులకు అన్ని విధాలా మేలు చేస్తాం ● వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

సత్తెనపల్లి రూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేయడమే కాక, రైతులకు అన్నివిధాలా మేలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సత్తెనపల్లి వ్యవసాయమార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ అభినందన సభ ఆదివారం రాత్రి స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో జరిగింది. సభలో ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. రైతులకు వెన్నెముకగా నిలిచే వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖలకు గత వైసీపీ ప్రభుత్వం తాళాలు వేసి.. ఐదేళ్లలో సర్వనాశనం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆ శాఖలను గాడిలో పెట్టిందన్నారు. మార్కెట్ సెస్‌ను కమిటీలకే ఇచ్చి రైతుల అభివృద్ధికే ఆ నిధులను ఖర్చుచేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో మార్కెట్ సెస్‌ను, గ్రామ పంచాయతీల డబ్బును దొంగల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. వ్యవస్థాన్ని జగన్ ప్రభుత్వంలో సర్వనాశనం చేశారన్నారు. సత్తెనపల్లి యార్డులో రైతుబజారుకు స్థలం ఇస్తే 24 గంటల్లో దాని నిర్మాణానికి కృషి చేస్తామని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక మిర్చికొనుగోలు కేంద్రం ఏర్పాటుపై దృష్టి సారిస్తామని తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవు

గత సైకో ముఖ్యమంత్రి వల్ల రాష్ట్ర ప్రజలతో పాటు ప్రతిపక్షాలు కూడా ఆ ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అచ్చెన్నాయుడు అన్నారు. కక్ష సాధింపే ధ్యేయంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో కేసులు బనాయించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఎటువంటి కక్ష సాధింపులకు పాల్పడదని స్పష్టం చేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీచేసిందని మండిపడ్డారు. అందుకే ప్రజలు కన్నెర్ర చేసి 11 సీట్లు ఇచ్చారన్నారు. యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ శిరిగిరి ఆదిలక్ష్మి, పాలక వర్గ సభ్యులను మంత్రి, ఎంపీ లావు, చీఫ్‌విప్, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. రైతుల మేలుకోసం పనిచేయాలని కమిటీకి సూచించారు. అభినందన సభను మంత్రి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి, గోనుగుంట్ల కోటేశ్వరరావు, మన్నెం శివనాగమల్లేశ్వరరావు, కనుమూరి బాజీచౌదరి, మక్కపాటి రామచంద్రరరావు, పల్లపాటి పెద్దిరాజు, నాగోతు శౌరయ్య, చౌట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మండలంలోని గుడిపూడిలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. గ్రామంలో నూతన సచివాలయం, ఆర్‌బీకే, సీసీ రోడ్డు, హెల్త్ సెంటర్, వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లను ఆయన ప్రారంభించారు. అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. మంత్రి, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

ప్రమాదాల నివారణ జాగ్రత్తలు తెలుసుకోవాలి

● అగ్నిమాపకశాఖ జిల్లా అధికారి శ్రీధర్

పిడుగురాళ్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళ అగ్నిప్రమాదాలు, గృహాలు, అపార్ట్‌మెంట్లలో గ్యాస్‌లీక్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకోవాలని అగ్నిమాపకశాఖ జిల్లా అధికారి ఎస్.శ్రీధర్ అన్నారు. ఆదివారం అగ్నిమాపకశాఖ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆ శాఖ పిడుగురాళ్ల కార్యాలయంలో పొదుపు సంఘం మహిళలకు అగ్నిప్రమాదాలు, గ్యాస్ ప్రమాదాలను ఏవిధంగా ఎదుర్కోవాలో మంటలలో చిక్కుకున్నప్పుడు తనను తాను రక్షించుకునే విధానం గురించి డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ పిడుగురాళ్ల అధికారి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ హర్ష, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

పిడుగురాళ్ల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి ఎంతో అవసరమని రోటరీక్లబ్ అధ్యక్షుడు గుండా అశోక్‌బాబు అన్నారు. ఆదివారం పదిమంది పేద మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. పొట్టి భాస్కర్(యుఎస్‌ఏ) సహకారంతో కుట్టుమిషన్లను అందించారు. అనంతరం రోటరీక్లబ్ సభ్యులు గుండా గురవయ్య సహకారంతో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని క్లబ్ అధ్యక్షుడు అశోక్‌బాబు, కమిటీ సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో నీరుమళ్ల రాజేష్, భవనాశి నరసింహారావు, కాకుమాను శ్రీనివాసరావు, ఎస్ ముత్తారెడ్డి, యేలూరి పుల్లారావు, గర్రె సుబ్రహ్మణ్యం, పసుమర్తి రమేష్, గుండా గురవయ్య, కొత్త రవి, గంధం హరికృష్ణ, మౌలాసాహెబ్, మాచర్ల శ్రీనివాస్, వంకాయల గోపి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీవేణుగోపాలస్వామి విగ్రహప్రతిష్ఠ చేస్తున్న రుత్వికులు

వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి విగ్రహప్రతిష్ఠ

అమరావతి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎండ్రాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయశిఖరం, మూలవిరాట్, వినాయక, సుబ్రహ్మణ్య, సరస్వతీదేవి, ఆంజనేయస్వామివార్ల విగ్రహాల ప్రతిష్ఠ ఆదివారం వైభవంగా జరిగింది. పరుచూరుకు చెందిన బ్రహ్మర్షి కారంచేటి దక్షిణామూర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నిత్యపూజ, రత్నన్యాసం, యంత్రస్థాపన, బింబప్రతిష్ఠతోపాటు పలు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ఠ మహోత్సవంలో గ్రామస్తులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన బంధువులు పాల్గొని స్వామివార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి స్వామివారిని సందర్శించారు. ఎండ్రాయి గ్రామానికి చెందిన అద్దంకి పూర్ణచంద్రరావు స్వామివారికి వెండికిరీటాన్ని సమర్పించారు.

26నుంచి 30వ తేదీ వరకు..
దాచేపల్లిలో రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

దాచేపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): దాచేపల్లి గ్రామదేవత శ్రీవీర్లంకమ్మ తల్లి 25వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26వ తేదీన ప్రారంభమైయ్యే పోటీలలో విజేతలకు నగదు బహుమతులు, షీల్డ్‌లు అందజేయనున్నారు. డిపాజిట్‌కు 8121971738, 9985323366, 6300206578 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు. ఈ ఐదు రోజులపాటు పోటీలకు, భక్తులకు దేవస్థాన అభివృద్ధి కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టింది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 22.22 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 4వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుందన్నారు.

విద్యార్థులపై యువకులు దాడి

మాచర్లటౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్ర జ్యోతి): విద్యార్థులపై యువకులు దాడిచేసి, గాయపరిచిన ఘటన మాచర్లలో జరిగింది. నెహ్రూనగర్‌కు చెందిన షేక్‌అన్వర్ ఆదివారం తన స్నేహితులు జలీల్, చరణ్‌తో కలిసి ఇన్‌స్టా రీల్స్‌కోసం పీడబ్ల్యూడీ కాలనీలోని వాణీగ్రౌండ్‌కు వెళ్లాడు. కాగా, అక్కడ కొందరు యువకులు వారిపై కర్రలతో దాడి చేసి, గాయపరిచారు. ఈ దాడిలో అన్వర్ తలకు గాయంకాగా, స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు వైద్యశాలకు చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా జలీల్, చరణ్‌లకు స్వల్ప గాయాలయ్యాయి.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

దాచేపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఓ విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం దాచేపల్లి నగర పంచాయతీ టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నారాయణపురంలో మండల పార్టీ కన్వీనర్ బెల్లంకొండ బద్రి అధ్యక్షతన జరిగిన జన్మదిన వేడుకల్లో తంగెళ్ళ శ్రీనివాసరావు, నర్ర పుల్లయ్య, వేముల తిరుమలకుమార్, అక్కినపల్లి బాలయ్య, పగడాల భాస్కరరావు, ఐనాల శ్రీరాముల, మునగ నిమ్మయ్య, వేముల వినోద్‌రెడ్డి, అంబటి శేషగిరిరావు, సొసైటీ నారాయణ, చికెన్ జానీబాషా, నాయక్ అబ్దుల్లా, కూరాకుల నాగేశ్వరరావు, తూమాటి నరసింహారావు, మాజీ సర్పంచ్ షేక్ వలి, బొమ్మిరెడ్డి సత్యం, ముస్యం శ్రీనివాసరావు, కొప్పుల నాగేశ్వరరావు, పాముల కిషోర్, రుద్రాల అచ్చరావు పాల్గొన్నారు. కేసానుపల్లిలో నెల్లూరు రామకోటయ్య, కోట శాయన్న, షేక్ జానయ్య, నెల్లూరి కోటయ్య, బొల్లా కిట్టారావు, పెదగార్లపాడులో కోరె రామారావు, పరంజ్యోతి, తక్కెళ్ళపాడులో మామిడి చంద్రశేఖరరావు, ఆవుల శివకృష్ణ, సిద్ధంశెట్టి పకీరయ్య, బ్రహ్మానందరావు, రామాపురంలో వేముల వినోద్‌రెడ్డి, వేముల వీరరాఘవరెడ్డి, మాదినపాడులో తూమాటి నరసింహారావు, సైదయ్య సాదినేని కోటేశ్వరరావు, తంగెడలో చంతపల్లి హసాన్ అహమ్మద్, జానీ వేడుకల్లో పాల్గొన్నారు.

● మాచవరం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలుమాచవరంలో టీడీపీ శ్రేణులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు యడ్లపల్లి రామారావు, చల్లాపల్లి నరసింహారావు, చిట్టిప్రోలు నరసింహారావు, కొల్లి కృష్ణమూర్తి, పుసులూరి రామయ్య, మునగాల సాంబయ్య, పూర్ణయ్య, పలు గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని



దాచేపల్లి: నారాయణపురంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

పిడుగురాళ్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కొండమోడు వీరమ్మకాలనీలోని దీనమ్మ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేఎస్‌ఆర్ విద్యాసంస్థలు, పీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్‌రావు, సాదినేని నరసింహారావు, కోనేటి ప్రసన్న పాల్గొన్నారు.

కష్టపడే వారికే టీడీపీలో పదవులు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): టీడీపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు వుంటుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం పట్టణ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ శ్రేణులు, గ్రామస్థాయి నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. సంస్థాగత ఎన్నికలలో గ్రామస్థాయి నుండి కమిటీ సభ్యుల ఎన్నిక జరపాల్సివుందని, గ్రామాలలో అందరూ సమన్వయంతో కమిటీలను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త చినసుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ తురకా వీరస్వామి, మండల పార్టీ కన్వీనర్లు గండికోట వెంకటేశ్వర్లు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, బడిగుంచల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ భద్రి, పాండురంగ శ్రీను, పణితి రవి, మునగా నిమ్మయ్య, కనిగిరి శ్రీను, నర్రా పుల్లయ్య, వడ్డవల్లి సాంబశివరావు, రామకృష్ణ, చావా రామారావు, వున్నం సురేష్, సయ్యద్ అమీర్‌అలి, కోట హరి, ముప్పాళ్ల సాంబయ్య, ఎల్‌విఆర్, నర్రా సాంబశివరావు తదితరులున్నారు.



అచ్చంపేటలో కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు


క్రోసూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఆదివారం క్రోసూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు.ఆస్పత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌లు ఏపూరి నాగేశ్వరరావు, కాంద్రు కాశయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నలజాల సదాశివరావు, టీడీపీ నాయకులు నలజాల కోటేశ్వరరావు, గుడిపాడు బాషా, అనుముల వెంకటరామిరెడ్డి, తోకా వెంకటరావు, దుద్దుల యోహాన్, మన్నెం శ్రీను పాల్గొన్నారు. ఊటుకూరులో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంట రాణి, నాగవరంలో మాజీ ఎంపీపీ శుభాషిణి ఆధ్వర్యంలో, మండల గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

● అమరావతి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను మండలంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు స్థానిక టీడీపీ కార్యాలయంలో కేక్‌లు కట్ చేయించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

● అచ్చంపేట, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా అచ్చంపేటలోవేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రజలకు అన్నదానం, ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలోవెనిగండ్ల కోటయ్య, పాటిబండ్ల బాపిరాజు, పసుపులేటి పాపిరెడ్డి, బత్తుల శ్రీనివాసరావు, గంధం కోటేశ్వరరావు, సూరె పున్నారావు, తిరువాయిపాటి ఆంజనేయులు, చల్లా అనూపకళ, రాయిడి సాంబశివుడు, తొట్టెంపూడి శివకృష్ణ, నెల్లూరి వెంకటయ్య, అంబటి నారాయణ, బోడెల సాంబిరెడ్డి, తుమ్మా విజయారెడ్డి, కోటా చంటి, మేకల హనుమయ్య, దుద్దుల సునీల్ కుమార్, ఏసుపోగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● బెల్లంకొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బెల్లంకొండ మెయిన్ సెంటర్‌లో తెలుగు యువత నాయకుడు సలాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్, సర్పంచ్ జ్యోతిసముద్రం, సయ్యద్‌జానీ, చిట్టి, అహమ్మద్, ఎన్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపాలెంలో మండల కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో, మాచాయపాలెం, న్యూచిట్యాలలో వేడుకలను నిర్వహించారు.

● పెదకూరపాడు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు పెదకూరపాడులో టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుచ్చయ్యపాలెంలో తెలుగురైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కేక్‌లను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. పాటిబండ్ల కారుణ్య వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, టీడీపీ మండల నేతలు మోదుగుల చంద్రశేఖర్, మక్కెన సాగర్, నెల్లూరి మల్లిఖార్జున్, గంగినేని లీలావతి, షేక్ ముంతాజ్, సరిపూడి కృష్ణ కుమారి, ఏరువ బాలిరెడ్డి, పరుచూరి వెంకటరావు, పి.శ్రీధర్, శ్రీ రామినేని లక్ష్మణ్, కె. భద్రయ్య, పి.చంద్రవర్ధ, వెంకయ్య పాల్గొన్నారు.



పెదకూరపాడులో కేక్ కట్ చేస్తున్న రమేష్, ఆంజనేయులు

బంగారు భవిష్యత్‌కు చంద్రబాబు బాటలు

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి ప్రజావేదికలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా, టీడీపీ నేతలు



రాజుపాలెం జనసేన మండల పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న కూటమి నేతలు

సత్తెనపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు ప్రజల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. టీడీపీ ప్రజావేదికలో ఆదివారం ఆయన జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. అనంతరం ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలుగు యువత నాయకులు చర్చిల్లో, మసీదుల్లో, దేవాలయాల్లో ప్రత్యేక పూజలుచేశారు. కార్యక్రమంలో టీడీపీనేతలు నాగోతు శౌరయ్య, ఎలినేడి రామస్వామి, తాతా జయప్రకాష్‌నారాయణ, కనుమూరి బాజీచౌదరి, మక్కపాటి రామచంద్రరరావు, సయ్యద్ పెద కరిముల్లా, కోమటినేని శ్రీనివాసరావు, బండారు నాగరాజు, గుంటూరు ఆశీర్వాదం, మన్నవ, బోడెంపూడి రాజేశ్వరి, చౌట శ్రీనివాసరావు, పూజల వెంకటకోటయ్య, వక్కంటి అజయ్, డాక్టర్ సుజాత, గుర్రం వెంకటేశ్వరరావు, పురుషోత్తంనాయక్, గొల్లపల్లి వీరాంజనేయులు, సైదేశ్వరరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, మారెళ్ళ స్వామి, కాకుమాను సైదయ్య, నాగులు, హనుమంతరావు, పలువురు కూటమి నేతలు ఉన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

రాజుపాలెం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయం, జనసేన మండల పార్టీ కార్యాలయంలో కేక్‌ను కూటమి నేతలు కట్‌చేశారు. ఆకులగణపవరం, బలిజేపల్లి, ఉప్పలపాడు, కొత్తూరు, నెమలిపురి తదితర గ్రామాలలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట నరసయ్య, కణదం శ్రీనివాసరావు, గడేసు వెంకట్రావు, అంకాళ్ల ప్రభుదాసు, షేక్ అల్లాబక్షు, సానికొమ్ము కోట్టిరెడ్డి తదితరులు ఉన్నారు.

అపర చాణక్యుడు చంద్రబాబు..

నకరికల్లు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో అపర చాణక్యుడు చంద్రబాబు అని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం నకరికల్లు టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేశారు. చౌత్రసెంటర్‌లో మండల వాణిజ్యవిభాగం అధ్యక్షుడు షైలవరపు శివకోటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో తిరుమలశెట్టి వెంకటరావు, హుస్సేన్‌బీ, ఖాశి, కిషోర్, వెంకట గురువులు, శివకోటేశ్వరరావు, శ్రీహరి, జవ్వాజి వెంకట సుబ్బయ్య, నాగూర్, గోపిశెట్టి ఆంజనేయులు, సుబ్బారావు, నాగేశ్వరరావు, గుజ్జుల పౌలు, భవనాశి కిషోర్, జవ్వాజి వెంకటసుబ్బయ్య, రుసుం సైదారావు, ఎం కాశీ విశ్వనాథం, మిరియాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో కేకు కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ముప్పాళ్ళ టీడీపీ కార్యాలయంలో మాజీ ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు కేకు కట్‌చేశారు. కార్యక్రమంలో అబ్దుల్‌మజీద్, డబ్బుకొట్టు నారాయణ, గంగారాం ఖాశిం, మౌలాలి, నాము శివ, టైలర్ సైదా తదితరులున్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

సత్తెనపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి ఎంవీ సుబ్బారావు అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం వారోత్సవాల ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజయ భాస్కర్‌రెడ్డి, మహీందర్‌రెడ్డి, రమణా నాయక్, గోవిందు, నాగేశ్వరరావు, సుబానీ, బాజీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

మాచర్ల, పిడుగురాళ్ల, పెదకూరపాడు, సత్తెన పల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజ కవర్గంలోని అన్ని మండలాల్లో ఈస్టర్ పండుగ ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురజాల నియోజక వర్గంలోని పిడుగురాళ్ల, తదితర అన్ని మండ లాల్లో ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకు న్నారు. పెదకూరపాడు మండలంలోని అన్ని మండలాల్లో ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా సత్తెనపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈస్టర్ పండుగను జరుపు కున్నారు.

టీడీపీ నేతలపై దాడి కేసులో 12 మందిపై కేసులు

మాచర్ల రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జమ్మలమడకలో టీడీపీ నేతలు జలసూత్రపు శ్రీకాంత్, నరసింహ, పవన్‌లపై శుక్రవారం రాత్రి జరిగిన దాడిలోకేసులో 12 మందిపై కేసులు నమోదు చేసినట్లు మాచర్ల రూరల్ ఎస్‌ఐ రవిబాబు ఆదివారం తెలిపారు. శ్రీకాంత్ ఫిర్యాదుమేరకు మల్లెల శ్రీను, యలమంద, రామారావుతోపాటు మరో 9మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌పై హర్షం

పెదకూరపాడు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్‌ను 2నుంచి 3శాతానికి పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వటం ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి.కరిముల్లారావుచౌదరి, ఎం.ప్రవీణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. క్రీడాకారులకు రిజర్వేషన్ కల్పించిన సీఎం చంద్రబాబు, మంత్రులు రామ్‌ప్రసాద రెడ్డి, లోకేశ్, శాప్ చైర్మన్ రవినాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ కోడెల విగ్రహావిష్కరణ

సత్తెనపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తాలూకా సెంటర్‌లో మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహకమిటీ సభ్యులు పోసాని వెంకటేశ్వర్లు, పూజల వెంకట కోటయ్య, డీ బాపయ్యచౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి కే అచ్చన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణలు ఆవిష్కరించారు. ముందుగా మునిసిపల్ కార్యాలయం వద్ద 21వ వార్డు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దివంగత సీఎం ఎన్‌టీఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కోడెల శివరామ్, ఎలినేడి రామస్వామి, డాక్టర్ మనోహర్, టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ పరికరాల అందజేత

చిలకలూరిపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ యార్డులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు చెందిన 72మంది రైతులకు రూ.18లక్షల సబ్సిడీతో సమకూర్చిన ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

సీఎం చంద్రబాబుకు అండగా ఉందాం

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



ఎంపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

చిలకలూరిపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకు అందరం అండగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిద్దామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. చిలకలూరిపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద నుంచి ట్రాక్టర్లు, జేసీబీలపై చంద్రబాబు నాయుడు ఫొటోలు పెట్టి తీన్మార్, తప్పెట్లు, డీజేలతో రైతులు, పార్టీ శ్రేణులు కలిసి భారీ ర్యాలీ జరిపారు.. ప్రత్తిపాటి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే కలిసి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలు చేసిన త్యాగాలను ఎన్నటికీ మర్చిపోమని చెప్పారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పోలవరం, అమరావతి నిర్మాణంతో రాష్ట్రాన్ని, తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలపాలన్నదే చంద్రబాబు లక్ష్యం అన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయితే చిలకలూరిపేట ప్రజలకు నీటి సమస్యలే ఉండవని చెప్పారు. గతంలో నకరికల్లు వరకు పనులు చేయడానికి రూ.600 కోట్లతో టీడీపీ ప్రభుత్వమే ఈ పథకానికి టెండర్లు పిలిచిందని, ఆ పనులు పూర్తయితే ఇప్పటికే నియోజకవర్గానికి కృష్ణా నీళ్లు అందేవన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, ఇనగంటి జగదీష్, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు: చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో గొప్ప సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలను పట్టణంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాసనగర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలోని గర్భవతులకు, బాలింతలకు, రోగులకు పండ్లు, రొట్టెలు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విఠంరాజుపల్లి గ్రామ సమీపంలోని బధిరుల పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులతో కలిసి భారీ కేక్ కట్‌చేసి పిల్లలకు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ డిపో సెంటర్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీ మాట్లాడుతూ 75 సంవత్సరాల జీవితంలో 50సంవత్సరాల పాటు ప్రజల సేవకే తన జీవితాన్ని అంకితంచేసి అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచారన్నారు. 25ఏళ్లకే ఎమ్మెల్యే 28వ ఏట మంత్రి, 45ఏళ్లకే ముఖ్యమంత్రి బాధ్యత తీసుకున్న చంద్రబాబు సమైఖ్య రాష్ట్రంలో 9ఏళ్లు పనిచేసి రికార్డు సొంతం చేసుకున్నారన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించడమే జీవిత ఆశయంగా పనిచేస్తున్నారని, 2047 రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర కోసం తామంతా భాగస్వామ్యులు అవుతామన్నారు. అనంతరం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాఫ్ అహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు ఎన్.శ్రీనివాసరావు, నాగశ్రీను, లెనిన్, ప్రభుత్వ వైద్యులు రజాక్, శ్రీనివాసరెడ్డి, బాలునాయక్‌తో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు జానీ, పీవీ సురేష్, ఎం.ఆంజనేయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కనపర్రు గ్రామ సమీపంలోని నైస్ అనాథ పాఠశాల విద్యార్థులతో కలసి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు చంద్రబాబుకు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెండు వందల మంది విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. కాగా తూబాడులో ఆదివారం రాత్రి కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దగ్గుమల్లి సాంబశివరావు, గాదె ఇన్నారెడ్డి, దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, షేక్ యాసిన్, షేక్ చాంద్ బాషా, తాహిర్, ఆర్‌ఎంపీ రఫీ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

● నరసరావుపేట: టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం నరసరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు పాల్గొని కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదానం జరిగింది. పార్టీ కార్యాలయం వద్ద మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించారు.

రాజకీయాలలో మేరునగ ధీరుడు చంద్రబాబు: కొమ్మాలపాటి

సమకాలిన భారత రాజకీయాలలో చంద్రబాబు నాయుడు మేరునగ ధీరుడని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. 75సంవత్సరాల జీవిత ప్రస్థానం, 46 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం ఆయన సొంతం అన్నారు. రాష్ట్ర రాజకీయాలే కాకుండా జాతీయ రాజకీయాలలో కూడా అయనకు అయనే సాటి అన్నారు.

యువతకు మార్గదర్శకుడు చంద్రబాబు: ఎమ్మెల్యే అరవిందబాబు

యువతకు చంద్రబాబు నాయుడు మార్గదర్శకుడు అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. అమరావతి నగర నిర్మాణం, రాజధానిలో రానున్న క్రీడాసిటీ, టూరిస్ట్ సిటీ ఇవన్నీ భావితరాలకి ఉపాధి



బధిరుల పాఠశాలలో విద్యార్థుల మధ్య చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, మక్కెన, తదితరులు

గనులు అన్నారు. రాష్ట్రంలో ఎప్పటికప్పుడు సాంకేతిక అభివృద్ధిని అందిపుచ్చుకొని తెలుగుజాతిని ప్రపంచంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూస్తూ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందాలని కోరుకునే వ్యక్తి చంద్రబాబునాయుడు అన్నారు. అదేవిధంగా టీడీపీ నియోజకర్గ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, గొట్టిపాటి జనార్ధనబాబు, టీడీపీ జిల్లా ప్రధాన క్యాదర్శి కొట్టా కిరణ్. జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, కొల్లి బ్రహ్మయ్య, వానిరెడ్డి రవి, కపిలవాయి విజయకుమార్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి హనుమంతురావు, రాష్ట్ర తెలుగు యువత నాయకుడు పొనుగోటి శ్రీనివాసరావు, షేక్ మన్నాన్ షరీఫ్, దాసరి ఉదయశ్రీ, అంగన్వాడీ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు కోసూరి రాధిక, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆలీ బాషా, మాబు, అంకమ్మ చౌదరి, నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: నరసరావుపేట పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో ఉన్న ఎంపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఆధివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిజేశారు. కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, తిరుమలకొండ నరసింహారావు, ఇమ్మడిశెట్టి కాశయ్య, రామకృష్ణ, చేకూరి సాంబశివరావు, కోండ్రుగుంట కృష్ణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: నరసరావుపేట పట్టణంలోని కోటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆసుపత్రిలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ కేక్‌కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కొల్లి ఆంజనేయులు, తిరుమలకొండ నరసింహారావు, రావర్ల జగ్గారావు, కొక్కిరాల శ్రీనివాసరావు, మందాడి రవి, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా కేక్‌లను కట్ చేశారు బిస్కెట్లు, చాక్లెట్లు, పంపిణీ చేశారు.

● శావల్యాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను శావల్యాపురం సెంటర్లోని ఎన్టీఆర్, పరిటాల విగ్రహాల వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు నలమాటి వెంకటేష్, టీడీపీ నేతలు గడిపూడి విశ్వనాథం, గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్ రావు, బొల్లా పేరయ్య, సాదినేని కృష్ణమూర్తి, మందలపు వెంకటనారాయణ, గడిపూడి రామాంజి, అమృతపూడి కోటయ్య, చెరుకూరి చౌదరి, కర్రి అంజయ్య, చెరుకూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





నైస్ పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్‌ను కట్ చేస్తున్న గోనుగుంట్ల కోటేశ్వరరావు, కోటలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ తదితరులు



స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ

వినుకొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): విద్యను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా శివశక్తి ఫౌండేషన్ పనిచేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వినుకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

● ఈపూరు: ఇంటర్‌లో 945 మార్కులు సాధించిన ఈపూరు మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్‌కే వర్షిణికి ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదివారం ఆయన నివాసంలో మెమెంటో అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీ సునీల్‌చౌదరి, కాటం కోటేశ్వరరావు, తిరుమలశెట్టి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఎంపీ లావు పూజలు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణలోని ఎన్‌జీవో కాలనీలో శ్రీలక్ష్మీనారాయణస్వామి సహిత అష్టలక్ష్మీ అమ్మవార్ల ప్రతిష్ఠా మహోత్సవం ఇటీవల జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అష్టలక్ష్మీ అమ్మవార్ల ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట నల్లపాటి రామచంద్రప్రసాదు, రొంపిచర్ల ఆంజనేయులు, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, నలబోతు వెంకటరావు, యనమదల వెంకట్రాయ్య, కె.శ్రీనివాసరావు, ఎన్‌జీవో కాలనీ వాసులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింల శాంతి ర్యాలీ



వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చిలకలూరిపేటలో జరిగిన ముస్లింల ర్యాలీ

చిలకలూరిపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆదివారం చిలకలూరిపేటలో ముస్లింలు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళామందిర్ సెంటర్‌లోని మర్కస్ మసీదు వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన సెంటర్ల గుండా సాగి తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి అంటూ నినాదాలు చేశారు. జాతీయ జెండాలు, ప్లకార్డులు, నల్ల బ్యాడ్జీలతో ర్యాలీగాసాగారు. తహసీల్దార్ హుస్సేన్‌కు నాయకులు వినతిపత్రం అందచేశారు. కాగా వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో మాజీ మంత్రి విడదల రజిని అకస్మాత్తుగా వచ్చి పాల్గొన్నారు. అయితే ఆమె ర్యాలీలో పాల్గొనడంపై అభ్యంతరం వ్యక్తం అయింది. దీంతో పోలీసులు ఆమెను ర్యాలీలో నుంచి వెళ్లిపోవాలని కోరారు. పోలీసులతో వాగ్వాదం తర్వాత రజిని కొంతసేపు ర్యాలీలో పాల్గొని మీడియాతో మాట్లాడి నిష్క్రమించారు. ర్యాలీలో అంజుమన్ ఇస్లామియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ జాన్ పీర్, హమద్, జమాతే ఉలేమా హింద్ అధ్యక్షుడు మౌలానా అనస్, సనా సేవా సంస్థ అధ్యక్షుడు యూసఫ్, మాజీ కౌన్సిలర్ రవూఫ్, ముస్లిం జేఏసీ సభ్యులు కరీముల్లా, నాసర్ వలి, షేక్ అబ్దుల్ జబ్బర్, అహ్మద్, రఫీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల తీరు గర్హనీయం: తెలుగు యువత నేత అబ్దుల్ మజీద్

చిలకలూరిపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చిలకలూరిపేటలో పార్టీలకు అతీతంగా జరిగిన నిరసన ర్యాలీలో వర్గ విభేదాలను సృష్టించి, లబ్ధి పొందాలన్న వైసీపీ తీరు గర్హనీయం అని తెలుగు యువత రాష్ట్ర నాయకుడు అబ్దుల్ మజీద్ ఆదివారం అన్నారు. ర్యాలీలో మాజీమంత్రి విడదల రజని పాల్గొని రెచ్చగొట్టేలా రాజకీయ ఆరోపణలు, రాజకీయ ప్రస్తావనలు తీసుకురావడం అభ్యంతరకరమన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో పార్లమెంట్‌లో నోరు మెదపకుండా, రాజ్య సభలో వారికి అనుకూలంగా ద్వంద వైఖరి అవలంబించింది వైసీపీ వారేనన్నారు. ముస్లింల మీద వైసీపీ నేతలకు అంత ప్రేమ ఉంటే వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు ఎందుకు పిలుపు ఇవ్వలేదని ప్రశ్నించారు.



అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థుల మానవహారం

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

వినుకొండ టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా వెల్లటూరు రోడ్డులోని ఫైర్ ఆఫీస్‌లో ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ ప్రభుత్వ వైద్యాధికారి అబ్దుల్ రజాక్ పాల్గొని మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరగకుండా ఫైర్ అవేరెనెస్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో ఫైర్ అధికారి నాగేశ్వరరావు, సిబ్బంది శ్రీనివాసరావు, రమణారెడ్డి, రవికుమార్, కేశవబాబు, ప్రభాకరరెడ్డి, కోటేశ్వరరావు, మస్తాన్, మల్లికార్జున్, రామకృష్ణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

నాదెండ్ల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నాదెండ్లలోని కర్మకాండల్లో పాల్గొనేందుకు వెళ్తున్న జంగం దేవర గణపవరం గ్రామ పరిధిలో రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గణపవరంనకు చెందిన మామిడి వీరలింగం (70) జంగం దేవరగా పని చేస్తుంటాడు. యడ్లపాడు మండలం తిమ్మాపురంలో ఆదివారం జరగనున్న కర్మకాండల్లో పాల్గొనేందుకు గ్రామం నుంచి టీవీఎస్‌పై బయలు దేరి ప్రసన్న వంశీ మిల్లు వద్ద జాతీయ రహదారిపై వచ్చాడు. చిలకలూరిపేట నుంచి గుంటూరు వైపు వెళ్ళే కారు అతడి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నాదెండ్ల పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వార్షికోత్సవం

నూజెండ్ల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నూజెండ్లలో ఆదివారం శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ 12వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వినుకొండ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్, టీడీపీ నాయకులు బచ్చు అంజిరెడ్డి, లగడపాటి సూరిబాబు, ఆలయ సేవకురాలు అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూరు మహిళ నేత్రదానం



హనుమాయమ్మ (ఫైల్‌ఫొటో)

వేల్పూరు (శావల్యాపురం) ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేల్పూరుకు చెందిన పారా హనుమాయమ్మ (65) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. మృతురాలు హనుమాయమ్మ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అమ్మ నేత్ర, అవయవ, శరీరదాన ప్రోత్సాహకుల సంఘం జిల్లా కో ఆర్డినేటర్ సంధ్రపాటి చలపతిరావు ఇచ్చిన సమాచారంతో పెదకాకాని శంకర్ ఆసుపత్రి ఐబ్యాంక్ సిబ్బంది వేల్పూరుకు వచ్చి మృతురాలి కళ్లలో కార్నియా పొరలు సేకరించారు. నేత్రదానం చేసిన హనుమాయమ్మ కుటుంబసభ్యులు పిచ్చయ్య, వీరాంజనేయులు, మల్లేశ్వరి, సామ్రాజ్యంలను వైద్యులు, చలపతిరావు, గ్రామస్థులు అభినందించారు.

పేద విద్యార్థులకు సివిల్ సర్వీస్ కోసం ప్రత్యేక శిక్షణ

● వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య

నూజెండ్ల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పేద ప్రాంత విద్యార్థులను శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్, డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకుడు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య అన్నారు. మండలంలోని సీతారామ్‌పురం డాక్టర్ లక్ష్మయ్య విద్యా సంస్థల్లో ఆదివారం శివ శక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సహకారంతో 30 నెలల శిక్షణ తరగతులకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ అర్హత పరీక్షకు 13మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య ఇంటర్వ్యూలు నిర్వహించి వారు సాధించిన మార్కులను వినుకొండలోని శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ కార్యాలయ మేనేజర్‌కు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్మోహన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీ రవి కుమార్, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్, ఎమ్మెల్యే కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కట్టుబడివారిపాలెంలో కొత్తగా నిర్మించిన నీటి తొట్టిని పరిశీలిస్తున్న అధికారులు

నీటి తొట్టెల నిర్మాణాల పరిశీలన

చిలకలూరిపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం, మద్దిరాల గ్రామాలలో పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ షణ్ముఖకుమార్, అదనపు కమిషనర్ జి.శివప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధలింగమూర్తి ఆదివారం పర్యటించారు. ఉపాధి హామీ వేతనదారులతో, గ్రామస్థులతో చర్చించి వారికి వేసవికాలంలో ఉపాధి హామీ పనులు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించారు. మద్దిరాలలో నిర్మాణంలో ఉన్న పశువుల నీటి తొట్టిని క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కట్టుబడివారిపాలెంలో ఇంకుడు గుంత, సిమెంట్ రోడ్డు, పశువుల షెడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. నరసరావుపేట క్లస్టర్ ఏపీడీ హీరాలాల్, చిలకలూరి పేట మండల ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రదీప్ పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

● నివాళులర్పించిన జీవీ ఆంజనేయులు

వినుకొండ టౌన్ ఏప్రిల్ 20: (ఆంధ్రజ్యోతి) క్రికెట్ ఆడుతూ 30 సంవత్సరాలు యువకుడు గుండె పోటుతో మృతి చెందిన సంఘటన పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. తెలుగుదేశం పార్టీ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని కుమ్మరి బజార్‌లో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీల్లో రణ హుసేన్ బజార్‌కు చెందిన షేక్ గౌస్ భాష (చంటి) ఆటలు ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి కింద పడిపోయాడు. సాటి క్రీడాకారులు వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి గోల్డెన్ అవర్ ఇంజక్షన్ చేయించారు. అయినప్పటి పరిస్థితి విష మించి మృతి చెందాడు. గౌస్ భాష వినుకొండలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు గౌస్ బాషా భౌతికదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, సీపీఐ నాయకులు చంద్రపాటి షైదా, తెలుగు దేశం పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

23న మండల సర్వసభ్య సమావేశం

వినుకొండ టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 23వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో చుట్టూరి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి చొరవచూపాలన్నారు.

ఘనంగా ఈస్టర్ పండుగ





వినుకొండ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరిగిన ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఈపూరులో ఈస్టర్ ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

వినుకొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు ప్రార్థనా మందిరాల్లో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి, రిఫార్మ్డ్ చర్చి, ఎఫ్రాయిమ్ ప్రార్థనా మందిరం, జీవాలయం, హోసన్న, జయధ్వని తదితర చర్చిల్లో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి ప్రపంచ మానవాళి కోసం తన ప్రాణాన్ని అర్పించి తిరిగి లేచిన రోజును ఈస్టర్ పండుగగా జరుపుకుంటామన్నారు. ఆయా చర్చిల్లో ప్రత్యేక కీర్తనలు, దైవసందేశాలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట రోడ్డులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈస్టర్ పండుగ ప్రేమ, క్షమాగుణం, పునరుత్థానానికి ప్రతీక అన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, చర్చి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. పాస్టర్లు సందేశాలను ఇచ్చారు. రొంపిచర్ల, మునమాక, కొత్తపల్లి, అన్నవరం, కొనకంచివారిపాలెం, అలవాల, మునమాక, మాచవరం, నలగార్లపాడు తదితర గ్రామాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

● ఈపూరు: ఈస్టర్ వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈపూరు, అంగలూరు, ముప్పాళ్ల, కొచ్చెర్ల, కొండ్రముట్ల చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

● చిలకలూరిపేట: పట్టణంలో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం క్రైస్తవ శ్మశాన వాటికల వద్దకు వెళ్లి తమ పూర్వీకుల సమాధుల మీద పూలు చల్లి, కొవ్వొత్తులు వెలిగించి వారిని స్మరించుకున్నారు. గుండయ్యతోటలోని క్రిస్టియన్ నిరీక్షణ ప్రార్థనా మందిరం, భావనారుషి నగర్‌లోని తండ్రి సన్నిధి, పురుషోత్తమపట్నం మార్గంలోని ఏసుక్రీస్తు దివ్యశాంతి నిలయం, తూర్పుమాలపల్లిలోని పరిశుద్ధ మత్తయ్య చర్చి, సంజీవనగర్‌లోని పరిశుద్ధ పౌలు చర్చి, సాంబశివనగర్ జీవము గల దేవుని సంఘం, సెయింట్ చార్లెస్ హైస్కూల్ ప్రాంగణంలోని ఆర్సీఎం చర్చిలలో కరుణామయుడు శిలువ వేసిన రోజును స్మరించుకున్నారు. పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కీర్తనలు ఆలపించారు. పాస్టర్లు ఏసుక్రీస్తు జీవిత చరిత్రను, ఈస్టర్ పండుగ ప్రాధాన్యతను వివరించారు. ఏసు క్రీస్తు దివ్య శాంతినిలయంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని దైవజనుల ఆశీర్వాదం తీసుకున్నారు. పాస్టర్ నందమూరి క్రిస్టోఫర్ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన పేరిట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్తిపాటి వెంట కొండా వీరయ్య, ఇనగంటి జగదీష్, పిల్లి కోటి తదితరులు ప్రార్థనలలో పాల్గొన్నారు.